స్థాపితం 1925 రిజిస్టర్డు నె H 45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 318 :: హైదరాబాద్ 20-12-1960 మంగళవారం :: 4 పేజీలు; 7 నయాపైసలు

పట్టణాల్లో పంచాయతీరాజ్ : ఒక సూచన

హైదరాబాద్, డిసెం 19: పట్టణ ప్రాంతాలలోకూడా పంచాయత్ రాజ్య వధకాన్ని అమలు పరిచే నిమిత్తం కార్పొరేషన్లకు జిల్లా పరిషత్తు స్థాయి- అధికారాలు కల్పించాలనీ అలాగే 50 వేల జనాభా పైబడి గల మున్సిపాల్టీలను పంచాయత్ సమితులుగా పరిగణించాలనీ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వి.బి. రాజు ఒక అభిప్రాయం ప్రకటించారు. విజయవంతమౌతున్న అధికార వికేంద్రీకరణ పథకం ప్రయోజనాల నుండి 20 శాతం ఉండే పట్టణ ప్రాంత ప్రజలనైనా దూరంచేయడం మంచిదికాదని ఆయన భావించారు.

నేపాల్ కమ్యూనిస్టుల రహస్య స్థావరప్రవేశం

ఖాట్మండు, డిసెంబరు 19. నేపాల్ [illegible] రాజకీయ నాయకులు అరెస్టు నుదిర్చుముగా తామ [illegible] ప్రముఖులంతా రహస్య స్థావరాల్లో ప్రవేశించారు. ఖాట్మండు లోయ కమిషనరు పత్రికా ప్రకటన ప్రకారము ఇప్పటికి 42 మంది రాజకీయ నాయకులు అరెస్టయ్యారు. వీరిలో బి.పి. కొయిరాలా ఆయన మంత్రులు, ప్రతిపక్ష నాయకుడు, దిగువసభ స్పీకరు లెక్కింపబడలేదు. నేడు మరో ముగ్గురు మాజీమంత్రులు అరెస్టయ్యారు.

ఏడేళ్లలో ఇండియాకుచమురుఉత్పత్తుల్లోస్వయంపోషకత్వం

భారత వ్యవసాయాభివృద్ధికి జర్మనీ సహాయం

ఐదుగురు జర్మనీ నిపుణుల నివేదికపై నిర్ణయం జరుగుతుందట: పనిముట్లు యివ్వవచ్చునట

న్యూఢిల్లీ, డిసెం 19

భారత వ్యవసాయాభివృద్ధికి సహాయం చేస్తానని పశ్చిమ జర్మనీ వెలిబుచ్చిన అభిప్రాయం దృష్ట్యా ఐదుగురు జర్మన్ నిపుణులు యిటీవల హిమాచల ప్రదేశ్, ఒరిస్సా మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలలో పర్యటించారని కేంద్ర అహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

"పేకేజి కార్యక్రమం" అనబడే జిల్లా వ్యవసాయాభివృద్ధి పథకాన్ని అమలు జరపడంలో పశ్చిమ జర్మనీ సహాయం చేస్తుందని శ్రీ కృష్ణప్ప అన్నారు.

ఐదుగురు నిపుణులలో ముగ్గురు వెళ్ళిపోయారు. ఇద్దరు తర్యటనానంతరం యింకా ఢిల్లీలో ఉన్నారు. వారంతా జర్మనీ చేరుకొన్న తరువాత తమదేశం భారత వ్యవసాయాభివృద్ధికి ఏమి సహాయం చేయగలదో సూచనలు చేస్తారు.

మంచిరకం వ్యవసాయ పరికరాల సరఫరా రూపంలో యీ సహాయం ఉంటుందని శ్రీ కృష్ణప్ప అన్నారు.

భావనగర్ కాంగ్రెసుకు ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, డిసెం 19

హైదరాబాదు, మైసూర్, మద్రాసు కేరళ రాష్ట్రాలనుండి భావనగర్ కాంగ్రెసు సమావేశములకు వెళ్ళు కాంగ్రెసు ప్రతినిధుల యొక్కయు, కార్యకర్తల యొక్కయు సౌకర్యార్థం బొంబాయి సెంట్రల్ నుండి అహమదాబాద్‌నకు పెద్దలైన్ పైనను; అహమదాబాదు నుండి భావనగరునకు చిన్న లైనుమీదను రెండు ప్రత్యేక రైళ్లను నడపవలెనని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శులు కోరగా పశ్చిమ రైల్వే అధికారులు అంగీకరించారు. ప్రత్యేక రైళ్ళు యీ క్రింది షెడ్యూల్డు ప్రకారం నడుప బడును.

ప్రథమ ప్రత్యేక రైళ్ళు 1961 జనవరి 8న ఉదయం బొంబాయి సెంట్రల్ నుండి బయలు దేరును.

రెండవ ప్రత్యేక రైలు జనవరి 4వ రాత్రికి బొంబాయి సెంట్రల్ నుండి బయలు దేరును.

ఈ రెండు ప్రత్యేక రైళ్ల ప్రయాణీకులను భావనగరుకు చేరవేయుటకు గూడ రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు.

ఈ రెండు ప్రత్యేక రైళ్ళబయలు దేరు వేళ్లలు, నిలుచుస్టేషన్ల వివరాలు తర్వలో ప్రకటించ బడుతాయని. ఈ సదవకాశాన్ని కాంగ్రెసు ప్రతినిధులు కార్యకర్తలు వినియోగించుకోవాలని కాంగ్రెసు కార్యదర్శులు ఒక ప్రకటనలో తెలిపారు.

రాజ్యసభసభ్యుని ఆకస్మికమరణం

రాజ్యసభలో అధ్యక్షుడు డా॥ రాధాకృష్ణన్ జోహార్లు

న్యూఢిల్లీ, డిసెం 19

ఢిల్లీనుమార్గమధ్యంలో గుంతకల్ స్టేషన్‌లో 16వతేదీన చనిపోయిన రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎం. వేలియుల్లాకు రాజ్యసభసభ్యులు నేడు ఒక నిమిషంపాటు మౌనముగా నిలబడి జోహార్లు అర్పించారు.

రాజ్యసభ అధ్యక్షుడు డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ శ్రీ వేలియుల్లా దేశభక్తికి, సేవానిరతికి జోహార్లు అర్పించారు.

.....

సికింద్రాబాద్ లిటరరీ అకాడమీ సమావేశం డిసెంబర్ 24 న సరోజినీ నాయిడు రోడ్‌లోని సికింద్రాబాద్ కళాశాల ఆర్ట్స్ సెక్షన్ భవనంలోజరుగుతుంది. శ్రీ కె. ఆర్. చంద్రశేఖరన్ "డాక్టర్ ఝివాగో" నవలను గురించి ప్రసంగిస్తారు.

బెరుబారి మార్పిడితో ఏర్పడే కాందిశీక సమస్య

కేంద్రం పునరావాససౌకర్యాలు సమకూరుస్తుందని లోకసభలో శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, డిసెంబర్ 19

బెరుబారి ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు మార్పిడి కావించడము వల్ల కాందిశీక సమస్య ఉత్పన్నమైతే ఆ కాందిశీకులందరకూ భారత ప్రభుత్వము పునరావాస సౌకర్యాలు కల్పిస్తుందని నేడు లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటించారు

స్వాధీన ప్రాంతాల విలీనీకరణబిల్లు, రాజ్యాంగపు 9 వ సవరణ బిల్లులను పరిశీలనకు ప్రతిపాదిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ సరిహద్దుల్లో శాంతి స్థాపనకు దోహదపడే విశాల దృక్పథముతో యీ బిల్లుల్ని గ్రహించాల్సిందనీ ఏదోకొంత భూభాగము పాకిస్తాన్‌కు ఇవ్వబడుతున్నదన్న భావముపట్టనీ పార్లమెంటు సభ్యులకు విజ్ఞప్తి చేశారు. జాతికి, బెంగాల్ ప్రజలకు యీబిల్లులు మంచివా కావా అని ఆలోచించండి కాని నా ప్రతిష్ఠకు చెందిన బిల్లులుగా వీటిని ఆలోచించవద్దని కూడా ఆయన అన్నారు. బెరుబారి విషయమై పాకిస్తాన్‌తో సంప్రదింపులు సాగుతున్నంతకాలమూ రాష్ట్రప్రభుత్వాలకు తెలుపుతూనే ఉన్నామనీ కాని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని సంప్రదించలేదన్న వివాదము రావడానికి ఏదో ఎక్కడో అపార్థము చేసుకోడము జరిగి ఉంటుందను కుంటున్నానని శ్రీ నెహ్రూ ప్రస్తావించారు.

అంతకు పూర్వము శ్రీ సుబిమాన్ ఘోష్ (ఫార్వర్డ్డు బ్లాక్-ప బెంగాల్), శ్రీ ఎ. బి. వాజపేయీ (జనసంఘ-యు పి) లు తెచ్చిన రెండు పాయింటాఫ్ ఆర్డర్లను స్పీకర్ శ్రీ అయ్యంగార్ త్రోసిపుచ్చారు. శ్రీ ఘోష్ బిల్లు రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఎన్నికల ప్రక్రియలో యీ అంశాన్ని చేర్చి ప్రజల అభిప్రాయము పొందనిదే ఇలా ఒక ప్రాంతాన్ని మరో దేశానికి ధారాదత్తము చేయరాదని శ్రీ వాజపేయీ పేర్కొనగా కాంగ్రెసు స్థానాలనుండి "లేదు లేదు"అని నినాదాలు వినిపించాయి బిల్లు అక్రమమో సక్రమమో రూలింగ్ ఇవ్వాల్సిందిగా శ్రీ సాధన చంద్రగుప్త (కమ్యూ-ప. బెం) స్పీకర్‌ను కోరారు. భూభాగాన్ని మరో దేశానికి రాధాదత్తంచేయడానికి సభ్యులకి అధికారము ఉందని స్పీకర్ రూలింగ్ ఇచ్చి చర్చ కొరకు రెండు బిల్లులు కలిపి చర్చించ బడుతాయనీ ఓటింగ్ విడిగా కైకొనబడుతుందనీ అన్నారు ప్రధాని అందుకు అంగీకరించారు.

కేరళఅసెంబ్లీలో వాయిదాతీర్మానాల త్రోసివేత

తిరువేంద్రం, డిసెం 19

కేరళ శాసనసభలో స్పీకర్ శ్రీ కె. ఎం. సీతిసాహిబ్ నేడు మూడు వాయిదా తీర్మానాలకు అనుమతిని నిరాకరించారు. అందులో రెండు కమ్యూనిస్టు సభ్యులవి, ఒకటి పి.ఎస్.పి. సభ్యుడిది. భారత ప్రభుత్వం కేరళలోని కొన్ని బ్యాంకుల విషయమై జారీచేసిన మారిటోరియం ఫలితంగా తలెత్తిన తీవ్రపరిస్థితిని చర్చించడానికి ఉద్దేశించి యీ తీర్మానాలు తేబడినవి.

ఈ అంశం రాష్ట్రప్రభుత్వ అధీనంలోనిది కాదని ఉపముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ ప్రకటించిన తరువాత స్పీకర్ ఆ రూలింగ్ యిచ్చారు.

రష్యా సాయం వల్ల సాధ్య పడగలదట

బొంబాయి సభలో బెనెడిక్టోవ్ వాగ్దానం

బొంబాయి, డిసెంబర్ 19

మరో ఐదేళ్ళలో లేదా ఏడేళ్ళలోనైనా చమురు ఉత్పత్తుల దిగుమతులకై ఏ మాత్రమూ విదేశాలమీద ఆధారపడకుండా ఇండియా స్వయం పోషకత్వాన్ని సాధించుకోడానికి అనువుగా ఇండియాలో చమురు గనుల అన్వేషణలో రష్యా సాయం ప్రయోజనకర మౌతుందని ఇండియాలోని రష్యా అసాధారణ రాయబారి ఇవాన్ ఎ. బెనెడిక్టోవ్ యిన్కడ యునెస్కో ఆధ్వర్యాన జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ వాగ్దానము చేశాడు.

ఇందువల్ల ఇండియాకువిదేశీమారక ద్రవ్యం ఎంతోమిగులుతుందంటూ బెనెడిక్టోవ్ యింతవరకు రష్యా నిపుణుల సహాయంతో ఇండియాలో కనుగొన బడిన చమురు గనుల సంపత్తి దృష్ట్యా యీప్రగతి సాధ్యమేనని భావించాడు.

యునెస్కో ఆధ్వర్యాన నేడు బొంబాయి యూనివర్సిటీలో ప్రాచ్య పాశ్చాత్య సంస్కృతుల పరస్పరాభినందనను దేశిస్తూ జరుపబడే సప్తాహాన్ని బెనెడిక్టోవ్ ప్రారంభించాడు.

గత కొన్ని సంవత్సరాలుగా క్రీడా సాంస్కృతిక, సాంకేతిక, శాస్త్రీయ, వాణిజ్యసంబంధాలు సహాయసంపత్తులు ఉభయదేశాల మధ్య పెంపొందాయని రష్యా రాయబారి బెనెడిక్టోవ్ ప్రస్తావించాడు. గత ఫిబ్రవరిలో ఉభయ ప్రధానుల ఒప్పందాన్నికూడా అతడు ప్రస్తావించాడు. రష్యా సప్తవర్షప్రణాళిక విజయవంత మౌతున్న కొద్దీ ఇండియా రష్యా సంబంధాలుకూడా పరస్పర ప్రయోజనకరంగా అభివృద్ధి చెందగలవని ఆకడన్నాడు.

బొంబాయి యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ డా॥ వి. ఆర్. ఖనోల్కర్ కూడా ప్రసంగించారు.

భారత వ్యవసాయాభివృద్ధికి జర్మనీ సహాయం

ఐదుగురు జర్మనీ నిపుణుల నివేదికపై నిర్ణయం జరుగుతుందట: పనిముట్లు యివ్వవచ్చునట

న్యూఢిల్లీ, డిసెం 19

భారత వ్యవసాయాభివృద్ధికి సహాయం చేస్తానని పశ్చిమ జర్మనీ వెలిబుచ్చిన అభిప్రాయం దృష్ట్యా ఐదుగురు జర్మన్ నిపుణులు యిటీవల హిమాచల ప్రదేశ్, ఒరిస్సా మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలలో పర్యటించారని కేంద్ర అహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

"పేకేజి కార్యక్రమం" అనబడే జిల్లా వ్యవసాయాభివృద్ధి పథకాన్ని అమలు జరపడంలో పశ్చిమ జర్మనీ సహాయం చేస్తుందని శ్రీ కృష్ణప్ప అన్నారు.

ఐదుగురు నిపుణులలో ముగ్గురు వెళ్ళిపోయారు. ఇద్దరు తర్యటనానంతరం యింకా ఢిల్లీలో ఉన్నారు. వారంతా జర్మనీ చేరుకొన్న తరువాత తమదేశం భారత వ్యవసాయాభివృద్ధికి ఏమి సహాయం చేయగలదో సూచనలు చేస్తారు.

మంచిరకం వ్యవసాయ పరికరాల సరఫరా రూపంలో యీ సహాయం ఉంటుందని శ్రీ కృష్ణప్ప అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 5గురు టీచర్లకు రాష్ట్రపతి సత్కారం

న్యూఢిల్లీ, డిసెం 19

ప్రశంసనీయమైన సాంఘిక సేవకు పరిగణనగా 71 మంది ఉపాధ్యాయులకు రాష్ట్రపతి డిసెంబరు 22వ తేదిన స్థానికవిజ్ఞాన భవనంలో జాతీయబహుమతులను బహూకరిస్తారని నిన్ననే వార్త ప్రకటించారం. ఈ బహుమతులు 20 సంవత్సరాలు పైబడిన సర్వీసు ఉన్నవారికే లభిస్తాయి.

బహుమతిగ్రహీతల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన యీ క్రింది ఐదుగురున్నారు: శ్రీ మెహర్ యర్ కపూన్ జీ, (దెబిటి మూగవారి సెకండరీ పాఠశాల, మలక్‌పేట, హైదరాబాదు). శ్రీ మరువాడ శంకరరావు (హెడ్‌మాస్టర్, మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలు, గుజరాతిపేట శ్రీకాకుళం), శ్రీఅరిపిరాలసత్యనారాయణ మూర్తి (పూర్ణానందంపేట హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు విజయవాడ). శ్రీమతి పి చెంచు రత్నమ్మ, (జిల్లా పరిషత్ సీనియరు బేసిక్ స్కూలు శాళవాస్తి). శ్రీ కె. సీతారామారావు (హెడ్మాస్టరు, జిల్లా పరిషత్తు హయ్యర్ ఎలిమెంటరీస్కూలు, అల్లూరు, నెల్లూరు జిల్లా.)

పంచాయతి సమితులకు స్థాయీ సంఘాలు

మహిళా, శిశు సంక్షేమాలకై ఏర్పాటు

హైదరాబాదు, డిసెం 19

రాష్ట్ర పంచాయతి సమితులు జిల్లా పరిషత్తుల చట్టపు నిబంధనల పురస్కరించుకొని 1961 జనవరి మొదటి తేదీనుండి గవర్నర్ ప్రతి పంచాయత్ సమితులు మహిళలు పిల్లల సంక్షేమానికై స్థాయీ సంఘాల ఏర్పరచాలని ఆదేశించారు.

ఈ స్థాయీ సంఘాలు గ్రామ సేవికలు చేసే పనిని మహిళాభివృద్ధి విద్యా అక్షరాస్యత కార్యక్రమం ప్రసూతి శిశు సంక్షేమ కేంద్రాల నిర్వహణ చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం సాంస్కృతిక కార్యక్రమాలను [illegible] యగలవు.

తప్పు అంగీకరిస్తే అందర్నీ క్షమిస్తాను

ఇథియోపియా తిరుగుబాటుదార్ల నుద్దేశించి చక్రవర్తి ప్రకటన: రెండువేలమంది మృతి

అడిస్ అబాబా, డిసెం 19

ఇథియోపియా చక్రవర్తికి వ్యతిరేకంగా జరిగిన విప్లవంలో చనిపోయినవారు, గాయపడిన వారు మొత్తం 2000 మందని అంచనావేయబడింది.

ఈవిప్లవములో 4గురు ఇథియోపియా మంత్రులు చనిపోయారనీ, మరి ముగ్గురు మంత్రులు కానరావడము లేదనీకూడావార్త. ఇద్దరు విప్లవ నాయకులు ఆత్మహత్య చేసుకున్నారట.

శనివారంరాత్రి, ఆదివారం ఉదయంకూడ చక్రవర్తికి విధేయులయిన సైనికులు - తిరుగుబాటు దార్ల మధ్య తీవ్రమయిన ఘర్షణ, కాల్పులు జరిగినవి.

బాంబులకు ప్రభుత్వ భవనాలన్నీ బాగా దెబ్బతిన్నవి. గోడలు, వీధులు ఎక్కడ చూసినా రక్తమే. ఇరుగు కార్లు నలిగిపోయినవి

అమెరికా సమాచార కేంద్రం, ఐక్యరాజ్యసమితి ఆర్థికకమిషన్ కార్యాలయం కూడ దెబ్బతిన్నవి స్థానిక సిబ్బందిలోయిద్దరిని ఆముకోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి పేర్కొన్నది. ఆసుపత్రులలో గాయపడినవారు విపరీతంగా ఉన్నారు.

విధేయులైన సైనికులు నేడుకూడ తిరుగుబాటుదార్లపై గాలిస్తున్నారు. రాజధానిలో నేడు ప్రశాంతత నెలకొనినది.

ఇథియోపియా చక్రవర్తి నేడు ఒక బ్రాడ్‌కాస్టులో తమతప్పును అంగీకరిస్తే తిరుగుబాటు చేసిన వారందరినీ క్షమించగలనని ప్రకటించారు.

తిరుగుబాటు అనంతరం జరిగిన పోరాటంలో వేలాది అమాయిక ప్రజలు తమప్రాణాల్ని కోల్పోయారని అడిస్ అబాబా రేడియో మరో బ్రాడ్ కాస్టులో పేర్కొన్నది,

అఖిలభారత స్కౌట్ గైడ్ జంబోరీ

డిసెంబరు 27 నుండి బెంగుళూరులో

హైదరాబాద్, డిసెం 19

బెంగుళూరు బాపూజీ నగర్‌లో జరిగే 3వ అఖిలభారత జంబోరీలో ఆంధ్రప్రదేశ్‌నుండి సుమారు 530 మంది స్కౌట్లు. గైడ్లు. ఆఫీసర్లు హాజరవుతారు.

అఖిలభారత జంబోరీలో సుమారు పన్నెండువేలమంది స్కౌట్లు, గైడ్లు పాల్గొంటారు. పంచ ఛీఫ్ గైడు లేడీ బేడెన్‌పవెల్ భారత స్కౌట్ అండ్ గైడ్సు ఆహ్వానంపై అక్కడికి వస్తున్నారు జంబోరీ పారంభోత్సవం జరిగే డిసెంబర్ 27న ఆమె హాజరవుతారు. డిసెంబర్ 31 వరకూ జంబోరీ కొనసాగుతుంది.

ఈ జంబోరీకి మయిసూరు రాష్ట్ర భారత్ స్కౌట్సు అండ్ గైడ్సు సమితి తగుయేర్పాట్లు చేసింది

రాజ్యసభ సభ్యుల సరాసరి వయస్సు 47 సంవత్సరాలు

అందరికంటే చిన్నవాడు సెనేటర్ కెన్నడి యొక్క 35 సంవత్సరాల సోదరుడు రాబర్టు. అతనిని అటర్నీ జనరల్‌గా నియమించడం జరిగింది. అందరికంటే పెద్దవాడు బాబీ జ్యు మంత్రి లూథర్ హాడ్జెస్ (62) ఆయన ప్రస్తుతం ఉత్తర కరోలినా గవర్నర్.

మంత్రివర్గంలోకెల్లా ముఖ్యపదవి అయిన విదేశాంగ మంత్రి పదవి లోగడ డెమోక్రాటిక్ ప్రభుత్వాలలో విదేశాంగ శాఖలో పనిచేసిన డీన్‌రస్క్‌కు యివ్వబడింది.

మంత్రివర్గంలో ఆర్థిక మంత్రి డగ్లస్ డిల్లన్, రక్షణమంత్రి రాబర్టు మొనమరిపబ్లికన్ పార్టీకి చెందినవారు

మిన్నెసోటా మాజీ గవర్నర్ ఆర్విల్లి ఫ్రీమాన్ వ్యవసాయ మంత్రిగా, మరోగవర్నర్ అబ్రహం రూబాఫ్ (కానెక్టికట్) ఆరోగ్య, విద్య సంక్షేమశాఖల మంత్రిగానూ నియమించబడినారు.

అర్థర్ గోల్డుబర్గు కార్మిక శాఖ కార్యదర్శిగా స్థూవర్టు ఉడాల్ అంతర్గత వ్యవహారాల మంత్రిగా నియమించబడినారు.

ఎడ్వర్డు డెపోస్టుమాస్టర్ జనరల్‌గా ఉంటారు.

ఐక్యరాజ్య సమితిలో అమెరికా ప్రతినిధిగానియమించబడిన స్టీవెన్సన్‌కు మంత్రివర్గ సభ్యత్వంలేదు. కానిఆయన మంత్రివర్గ సమావేశాలకు హాజరు కాగలరనే ఆశిస్తున్నానని కెన్నడీ అన్నారు.

టిబెట్ కాందిశీకుల సంఖ్య తగ్గుదల

న్యూఢిల్లీ, డిసెం 19

భారతదేశములోకి వచ్చే టిబెట్ కాందిశీకుల సంఖ్య తగ్గిందని నేడు రాజ్యసభలో శ్రీ ఎస్. ఎం. లింగం అడిగిన ప్రశ్నకుజవాబిస్తూ అన్నారు.

భారత దేశములో టిబెట్ కాందిశీకుల సంఖ్య 17,800 వరకూ ఉన్నది.

పంచారతీఅధ్యక్షుని తొలగింపు

హైదరాబాద్, డిసెం 19

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా ఐతవరం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వీసం ఏడుకొండలును అధ్యక్ష పదవి నుంచి డిసెంబరు 22వ తేదీనుంచి తొలగించడానికై స్థానిక పరిపాలన శాఖ డైరెక్టరు ఆదేశించారు.

12 ఏళ్లలో 7,857 మంది ఉద్యోగులపై క్రమశిక్షణ చర్య

న్యూఢిల్లీ, డిసెం 19

1957 నుండి 1958వరకు 12 సంవత్సరాలపాటు సేకరించిన వివరాలను బట్టి ప్రభుత్వద్రవ్యాపహరణకు కోర్టులలో శిక్షలు పడిన 101 మందితోడు 7,857 మంది ప్రభుత్వోద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడినట్లు తెలుస్తున్నది కాజేసిననొమ్ము మొత్తాన్ని ఆయా ప్రభుత్వోద్యోగుల జీతనాళాలనుంచి రాబట్టుకోవటం జరిగింది

తీసుకొన్న క్రమశిక్షణ చర్యలు ఈ రకంగా ఉన్నాయి :-బర్తరపు, సర్వీసు నుండి డిస్చార్జి లేదా తొలగింపు-3 379 మంది. హోదాతగ్గింపు, తక్కువ వేతనంతో నిర్బంధంగా రిటైరు చేయించటం. లేదా ఇంక్రిమెంట్ల నిలుపుదల-817 మంది, యితరవిధాలుగా శిక్షకు గురి అయినారు. 2 283 మంది. 741 మంది ప్రభుత్వోద్యోగుల కేసులు పోలీసు దర్యాప్తులోఉన్నాయి, 170మంది పైకోర్టుల్లో విచారణ జరుగుతూంది. దాఖలాలు దొరకనందున 467 మంది ఉద్యోగులపై కేసులు వదులుకోవడం జరిగింది.

అమృతసర్ అరెస్టుల సంఖ్య 247

అమృతసర్, డిసెంబర్ 19

అకాలీ డిక్టేటర్ సంత్ ఫతేసింగ్ ప్రాయోపవేశం సందర్భంగా శాంతి భద్రతల పోషణకై నిన్న-నేడు జరిగిన అరెస్టుల సంఖ్య 247 అని తెలియజేయబడింది

సేవాదళ దినోత్సవాల సందర్భముగా వందన, ప్రమాణ స్వీకార, పతాకోత్సవము నేటి ఉదయము 8-30 గంటలకు గాంధీభవనంలో జరుగును, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మల్లిపూడి పల్నంరాజు పతాకాన్ని ఎగుర వేస్తారు

యు వ్యతిరేకింపబడిందని వి వి జి. అన్నారు.

అంధ్రప్రదేశ్‌నందు 10లక్షలకుపైన ఫైలేరియాకు గురియైనారని, యీ జబ్బు కరీంనగర్. మెదక్, నిజామాబాద్. మహబూబ్‌నగర్, అంధ్ర కోస్తా ప్రాంతములందు వున్నదని, దీనికై ప్రత్యేక శాఖ నేర్పాటుచేశారు. 1.2 లక్షలవీలు బడ్జెట్‌లో కల్గించబడిందని, ఫైలేరియా అదుపు యూనిట్లతో ఒకటి ఆంధ్రలోను: 2వది తెలంగాణలో పనిచేయుచున్నవనియు శ్రీ రాజు చెప్పారు.

వ్యాధి నిరోధకచర్యలందు సహాయపడుచున్న అంతర్జాతీయ యేజన్సీలకు మంత్రి అభినందనలు తెలిపారు.

కల్నల్ శ్రీనివాసన్ స్వాగతోపన్యాసం

భారతప్రభుత్వం 1953లో జాతీయ మలేరియా నిరోధక ప్రణాళికనుఅంతర్జాతీయ యేజన్సీల సహకారముతో మొదలుపెట్టినదని. ప్రణాళికముఖ్యోద్దేశము మలేరియా ప్రాంతాలలో నివసించు 2000 లక్షల జనులకు రక్షణ కల్పించుటే అని, 1957 - 58 వరకు 1620 లక్షల జనులకు దీనివల్ల లాభం కలిగిందని, యీలోగా మలేరియాను నిరోధించుటకన్న నిర్మూలించు మార్గాలు అన్వేషింపబడినాయని, ఐతే మలేరియా నిరోధకమందులకు తట్టుకోగల శక్తి మలేరియా క్రిములు గలదోమలు వృద్ధిచేసుకొనుచుండుట గమనించబడిందని, అందువల్ల నేడు ఉపయోగపడు మందు ముందుగూడ ఉపయోగ పడగలదనే నమ్మకంలేదనిభారతప్రభుత్వ ఆరోగ్యశాఖడైరెక్టర్ జనరల్ కల్నల్ ఎ. శ్రీనివాసన్ గవర్నర్ ప్రభృతులకు స్వాగతమిస్తూఅన్నారు.

ఏప్రిల్ 1958 లో దేశమంతటా మలేరియా అగుపు పుర్వమం ప్రారంభించబడియిప్పటికి రెండున్నర సంవత్సరాలు దాటిందని, తత్ఫలితముగా 78

(నాల్గవపేజి చూడుడు)

మలేరియా, ఫైలేరియాల పూర్తినిరూలన

ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఉద్ఘాటన

హైదరాబాద్, డిసెం 19

మలేరియా, ఫైలేరియా (బోదకాలు వ్యాధి) లను దేశం నుండి పూర్తిగా నిర్మూలింపజేయాలనీ అఖిలభారత మలేరియా, ఫైలేరియా సదస్సునకు అధ్యక్షతవహించిన ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. జి. రాజునొక్కివక్కాణించారు.

మలేరియా సోకిన 750 లక్షల జనంలో దాదాపు 8 లక్షలమంది ప్రతి సంవత్సరం చనిపోవుచున్నారని, భారతదేశమందలి 55 లక్షల మరణాలలో మలేరియా జ్వరంవల్లనే 50 శాతంకుపైగా ప్రతిసంవత్సరం సభిస్తున్నారని మంత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మలేరియానిర్మూలన ప్రగతినిగూర్చిమాట్లాడుచు తెలంగాణ యందలి వరంగల్, నిజామాబాద్ జిల్లాలు, హైద్రాబాద్ నగరము; ఆంధ్రప్రాంతమందలి నాగూర్ భద్రాచలం, పాడేరు ఏజన్సీ ప్రాంతాలు మలేరియాకు మిక్కిలి గురిఅవుతున్నాయని, యీరోగనిర్మూలనకై ఆంధ్రలో 1925లోను, తెలంగాణలో 1948లోను ఉద్యమ మారంభింపబడినదని శ్రీ రాజు తెలిపారు.

ఆంధ్రప్రాంతంలో రెండు జాతీయ మలేరియా అదుపు ప్రణాళికా యూనిట్లు తెలంగాణలో 3యూనిట్లు దాదాపు 50 లక్షల మందికి రక్షణ కలుగజేయుచున్నవని, కానిపక్షిల్ లో మలేరియా నిరోధానికై ఆదిలోనే తీసుకోవలసిన చర్యలనమలుపరచు నిమిత్తమై యిదివరకే ఖర్చుచేయబడిన మొత్తముకాకరు 1.10కోట్లఖర్చు అంచనా వేయబడినదని, మలేరియా నిరోధక చర్యలవల్ల మానవులలో పారబైట్ రిజర్వాయర్ చాలావరకు తగ్గిపోయి స్థానికవ్యాప్తి అరికట్టబడిందని శ్రీ పి వి జి.రాజు అన్నారు.

మలేరియా నిర్మూలనోద్యమంలో సర్వియలెన్స్, సూపర్ విజియన్ ముఖ్యము గనుక ఏప్రిల్ 1, 1958న 788 సర్వియలెన్స్ యిన స్పెక్టర్లను, 3150సర్వియలెన్స్ వర్కర్లనునియమించుట జరిగిందని మంత్రి చెప్పారు.

నిర్మూలనోద్యమమును కొనసాగించుటయందలి కష్టములను గూర్చి వివరిస్తూ శిక్షణపొందినట్టియు, అర్హతకలిగినట్టియు వ్యక్తులు దొరకకుండుట వల్లను. ప్రజలు తమ గృహాలయందు మలేరియా నిరోధక మందులను చల్లించుకోకుండుట వల్లను పనిలో ఆటంకము జరుగుచున్నదని మంత్రి తెలిపారు.

మలేరియా ఉద్యోగులకై ఆరోగ్యశాఖ ప్రత్యేక భృతిని యివ్వవలెనని ప్రభుత్వాన్ని కోరినదని, అయితే అందులో కొందరు అధిక లాభాలు పొందుతున్నందున ప్రత్యేక భృతి విషయమై పరిశీలించి తగు నిర్ణయం తీసుకోగలమని శ్రీ రాజు తెలిపారు.

లాంగ్జూ పునరాక్రమణ అభిలషణీయం కాదు'

రాజ్య సభలో ప్రధాని నెహ్రూ వివరణ

కొత్తఢిల్లీ, డిసెంబరు 19

అంటువ్యాధులు కారణంగా చైనావారు విడిచి వెళ్ళిపోయిన లాంగ్జూ ప్రాంతాన్ని భారతాధికారులు పునః స్వాధీనపరుచుకోవాలంటే భారీ సైనిక కార్యక్రమాలు సాగించాల్సి ఉంటుంది కనుక, అక్కడ అంటువ్యాధు లున్నందున, పైగా లాంగ్జూకు కీలక ప్రాధాన్యం లేకాబట్టి ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకోడం అభిలషణీయంకాదని ఒక ప్రశ్నకు జవాబుగా ప్రధాని శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో చెప్పారు.

లాంగ్జూ ప్రాంతం చేరరాని గహన ప్రాంతంగా ఉందనీ అందువల్ల చైనావారు దాన్ని వదిలి వెళ్ళినా ఇండియా ఆక్రమించుకోదనీ చైనాకు వ్రాసిన లేఖల్లో భారత దేశమే పేర్కొన్నదనికూడా శ్రీ నెహ్రూ అన్నారు.

"ఆసియాలో ప్రపంచ బ్యాంకు"

ఇండియా, పాకిస్తాన్ సింహళ దేశాలలో ప్రపంచ బ్యాంకు కృషి వివరణ

న్యూఢిల్లీ, డిసెం 19

ప్రపంచ బ్యాంకు (అంతర్జాతీయ పునర్నిర్మాణం అభివృద్ధి నిమిత్తం పెట్టబడులు పెట్టే బ్యాంకు) ఇండియా వగైరా ఆసియా దేశాలలో జరిపిన కృషిని వివరిస్తూ "ఆసియాలో ప్రపంచ బ్యాంకు" (వరల్డు బ్యాంక్ ఇన్ ఏషియా) అనే చిన్న పుస్తకం ప్రచురించబడింది.

ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన ఈ 72 పుటల పుస్తకం, ఈ బ్యాంకు ఇండియా, బర్మా సింహళం, మలయా ఫెడరేషన్, జపాన్, పాకిస్తాన్, ఫిలిప్పీన్సు, తాయిలాండు దేశాలలో అభివృద్ధి కృషికి ఇచ్చిన దోహదాన్ని గురించి ప్రత్యేకంగా వివరించబడింది.

ఈ దేశాలలో మౌలిక సర్వీసుల అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు 150 కోట్ల డాలర్లు (712.5 కోట్ల రూపాయలు) పెట్టుబడి పెట్టినట్లు ఆ పుస్తకంలో తెలుపబడింది.

"ఉదాహరణకు, రోడ్డు, రైల్వే, నౌకా, విమాన రవాణా సౌకర్యాలకు ఇచ్చిన ఋణాలు, 1960 సెప్టెంబరు నాటికి ఈ బ్యాంకు ఇచ్చిన మొత్తం ఋణం 144.48,00,000 డాలర్లు (686,29,00,000 రూపాయలు)లో అయిదింట రెండువంతులు" ఉన్నవి. విద్యుచ్ఛక్తి, పారిశ్రామికాభివృద్ధుల నిమిత్తం ఒక్కొక్క దానికి ఇచ్చిన ఋణాలు మొత్తం దానిలో నాలుగోవంతు ఉన్నవి. మిగతాది వ్యవసాయాభివృద్ధికి ఇవ్వబడింది.

ఈ ఋణ సహాయాలుగాక ఇండియా పాకిస్తాన్‌ల మధ్య సింధు జలాల ఒప్పందం రూపొందటంలో ప్రపంచ బ్యాంకు తన పలుకుబడిని ఉపయోగించిన సంగతి ఈ పుస్తకంలో వివరించబడింది.

ఇండియాకు 24 ఋణాలు: ప్రపంచ బ్యాంకు ఇండియాకు 66.21,04,313 డాలర్లు (314,49,95,487 రూపాయలు) మొత్తానికి 24 ఋణాలు ఇచ్చినట్టు తెలుపుతూ ఆ పుస్తకంలో ఇంకా ఇట్లా వివరించబడింది.

"ఇండియా తన మొదటి పంచవర్ష ప్రణాళికను రూపొందించుకొనక ముందే-1950- లోనే ఇండియా రైల్వేల అభివృద్ధికి మధ్య భారతంలో విశాల భూములను వ్యవసాయయోగ్యం చేయటానికి ఒక ధర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్ర నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు సహాయం ఇచ్చింది. దామోదర లోయ అభివృద్ధి పథకములో ఈ విద్యుచ్ఛక్తి కేంద్ర నిర్మాణము మొదటి మెట్టు. ఆ తరువాత ఇచ్చిన ఋణాలన్నీ ప్రణాళికలో ముఖ్యప్రాజెక్టులకు ఇవ్వబడినవి."

ఇండియాకు ప్రపంచ బ్యాంకు ఇచ్చిన ఋణాలు ప్రాజెక్టుల వారీగా చూస్తే రవాణా సౌకర్యాలకు 11 ఋణాలుగా 37,64,70,000 డాలర్లు సుమారు 178.6 కోట్ల రూపాయలూ, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు 5 ఋణాలుగా 9,04,70,500 డాలర్లు (సుమారు 43 కోట్ల రూపాయలు), పరిశ్రమలకు 6 ఋణాలుగా 17,75,20,000 డాలర్లు (84.36 కోట్ల రూపాయలు), వ్యవసాయానికి 72,03,813 డాలర్లు (3.32 కోట్ల రూపాయలు)కు ఒక ఋణమూ, ఒక బహుళార్థక పథకానికి 1,05,00,000 డాలర్లు (4.98) కోట్ల రూపాయలకు ఒక ఋణమూ ఉన్నవి.

హోమియోపథిక్ వైద్యులసంఘ కార్యవర్గ ఎన్నిక

హైద్రాబాద్, డిసెంబర్ 19

ఆంధ్రప్రదేశ్ హోమియోపథిక్ వైద్యుల సంఘ హైద్రాబాదు జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం డిసెంబర్ 18 న జరిగినపుడు సంఘనియమావళిని అంగీకరించినది అదే సమావేశంలో అధ్యక్షులుగా డా॥ ఎ. శేషగిరిరావు, ఉపాధ్యక్షులుగ డా॥ టి. రాంచందర్ రావు డా॥ నజ్మల్ హుసన్, కార్యదర్శిగ డా॥ ఎ. ఆర్. వీరాస్వామి, సంయుక్త కార్యదర్శిగ డా॥ వి. హేమసుందర్, కోశాధికారిగ శ్రీమతి ఎం. కమలాదేవి. యితర కార్యవర్గ సభ్యులుగ డా॥ దానిష్మంద్, శ్రీమతి పరీఫున్నిసా, డా॥ కె. అప్పారావు డా॥ ఎం. సత్యనారాయణ. డా॥ జి నాగభూషణరావు, డా॥ వి. కృష్ణారావు, డా॥ టి. వి సుబ్బారావు ఎన్నుకోబడినారు.

హరిజన యువతి శవం

హైద్రాబాద్, డిసెంబరు 19

ఒక హరిజన యువతి మృతదేహం డిసెంబరు 15 వ తేదీన జహీరాబాద్ తాలూకా గూడపల్లి గ్రామంలోని ఒక బావినుండి తీయబడింది. మరణ కారణమేమిటో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శార్వరి సం॥ పుష్య శు॥ విదియ
ఉ 8-59 ఉపరి రా 2 వ
వ. వ 12-21 నుం; 1-51 వరకు
తె వ 6-13 నుంచి
(శాలివాహన శకము: 1882)
1960 డిసెంబరు 20 మంగళవారము

"వినుము నేల దోచి కొనినను దాయాదు లైన మాట మాటకేని నాడు వారి యెడను గీడు వారక చేసినం బగ జనించు నిట్లు భంగు లైదు."

—— భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్. నెం 35280
1960 డిసెంబర్ 20
మంగళవారము

స్వర్గీయ గురజాడ అప్పారావు

రాబోవు సంవత్సరమున నూరవ జయంత్యుత్సవము జరుగవలసిన మహనీయులలో గురజాడ అప్పారావు గారొకరు. భారత జాతీయ మహాకవి రవీంద్రునిశతజయంత్యుత్సవాలు జాతీయముగాను, అంతర్జాతీయముగాను నిర్వహింప బడుచున్నవి. స్వర్గీయ మోతీలాల్ నెహ్రూ గారిశతజయంత్యుత్సవమునుసముచితముగా జరుపుటకు దేశనాయకులతోకూడిన ఒక సంఘము యేర్పడినది. గడచిన నెల 30 వ తేదినాడు గురజాడ స్మారక సభలు తెలుగుదేశములో అనేకము జరిగినవి. ప్రతి సంవత్సరము యిటువంటి సభలు జరుగుచున్నవి. అదే విధముగా యీ సంవత్సరము జరిగిన సభలలో గురజాడ అప్పారావుగారి శతజయంత్యుత్సవ ప్రస్తావన వచ్చినది. ఇందుకొరకు సకలాంధ్ర దేశానికి ప్రాతినిధ్యము వహించు సంఘమొకటి యేర్పాటు కావలసిన అవశ్యకతకలదు. ఈ విషయమై మన దేశములోని సారస్వత సంఘాలు తగు శ్రద్ధ తీసికొనగలవని ఆశించుచున్నాము. ఇటీవలనే మన పొరుగు రాష్ట్రమైన మద్రాసులో సుబ్రహ్మణ్యం భారతి కి జరిగిన గౌరవము యీ సందర్భమున గమనించదగి యున్నది.

గురజాడ అప్పారావు గారి సారస్వత సేవనుగూర్చి ప్రత్యేకముగా ప్రశంసించవలసిన ఆవశ్యకతలేదు. నవ్యాంధ్ర వాఙ్మయానికి వైతాళికుడైన భాషామార్గ సంస్కర్త అప్పారావుగారు. వ్యావహారిక భాషావాదానికి అండగా, నిలచి, రచనలుగావించి, మార్గదర్శకుడైన మహాకవి గురజాడ అప్పారావు. ఈనాడు వ్యావహారికభాష సర్వజనులచేత అంగీకరించబడి, అనుసరించబడుచుండుటకు ముఖ్య కారణము గురజాడ రచనలేయని నిస్సందేహముగా చెప్పవచ్చు. ముత్యాలసరాలు, కన్యాశుల్కము తెలుగు భాషలో క్రొత్తదారులను జూపించిన ఉత్తమ వాఙ్మయము. రవీంద్రుడు భారతజాతికి జాతీయ గీతము రచించియిచ్చినట్లుగా అప్పారావుగారు తెలుగుదేశానికి "దేశమును ప్రేమించుమన్నా" అను ప్రబోధగీతమును వ్రాసియిచ్చినారు. ఈమహాకవు లిద్దరిలో పోలికల నెన్నింటినో చూపించవచ్చును. రవీంద్రుని వలె అప్పారావుగారు లోకమంతటిని యేకకుటుంబముగా భావించి, వసుధైక దృక్పథము గలిగిన మహాకవులు.

ఈనాడు మనపంచవర్ష ప్రణాళికలద్వారా దేశాభివృద్ధికిసర్వతోముఖమైన కృషి జరుగుచున్నది అప్పారావుగారు తమ ముత్యాల సరాలలో - యీ కృషిని గూర్చి స్వప్నములు గాంచినారు. ఆ స్వప్నములు యీనాడు సత్యములగుట గమనించదగిన విశేషము. అప్పారావుగారి నూరవ జయంత్యుత్సవము సకలాంధ్ర దేశానికి మహాపర్వముగా భావించుకొనవలసిన పండుగ. అందుచేత 1961 సంవత్సరమున నవంబరునెల 30వ తేదీనాడు జరుపవలసిన గురజాడ జయంత్యుత్సవము సముచితముగా నిర్వహించవలసి యుండును. ఇందుకొరకు ఇప్పటి వరకు కొన్ని సంఘాలు యేర్పడినవి. ఈ సంఘాల కార్యక్రమాలను సమన్వయించవలసి యుండును. ఇందుకొరకు కేంద్రసంఘమును యేర్పాటు చేయవలసి యుండును. ప్రభుత్వముయొక్కయు, ప్రజలయొక్కయు సంపూర్ణ సహకారమును సాధించి శతజయంత్యుత్సవాలను చక్కగా నిర్వహించగలుగునట్లుగా యీ కేంద్రసంఘమును రూపొందించవలసి యుండును. ఆంధ్ర మహాజనులు మహాకవులను గౌరవించుటలో యితరులకన్న యెంతమాత్రము వెనుకబడువారు కారని గురజాడ శతజయంత్యుత్సవాలు నిరూపించవలసియుండును.

నేపాల్‌లో రాజకీయ నాయకుల అరెస్టు

ఇంకా కొనసాగుతున్న తీరు

ఖాట్మాండు, డిసెం 19

కొయిరాలా మంత్రివర్గం రద్దు తర్వాత రాజకీయ నాయకులను మాజీ మంత్రులను అరెస్టుచేసే కార్యక్రమం నేపాల్‌లో ఇంకా కొనసాగుతూనే ఉన్నది. నేపాల్ మాజీ విదేశాంగ మంత్రి డి. ఆర్. రెగ్మి మరికొందరు అరెస్టు చేయబడినారు. ఈ నాయకుల ఇండ్లు సోదా చేయబడుచున్నవి. ముమ్ముందు వీరు విచారింపబడవచ్చని తెలుస్తున్నది.

.....

ఇటలీ నూనె నిపుణులు

భారత ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రదింపులు

కొత్తఢిల్లీ, డిసెం 19

ఇటలీయొక్క నేషనల్ పెట్రోలియమ్ అర్గనైజేషన్ కేంద్ర ఉక్కుగనులు ఇంధన తైల మంత్రాంగ ప్రతినిధులు జరిపిన సంప్రదింపులు ఫలవంతంగానే ఉన్నాయని తెలుసున్నది.

ఈ నెల 12 వ తేదీన ఇటలీ నూనె నిపుణులు ఇక్కడికి వచ్చారు. నూనె పరిశ్రమ యొక్క వివిధ రంగాలలో భారత ప్రభుత్వంతో సహకరించు విషయమై వారం రోజుల నుండి సంప్రదింపులు జరిగినవి. ఇటలీ నుండి నూనె యంత్రసామగ్రి సాంకేతిక నిపుణుల పిలిపించు విషయమై ఈ సంప్రదింపులలో ప్రధానంగా చర్చ వచ్చినది.

స్టెయిన్‌లెస్ స్టీల్ సామాన్లకు 'నగిషీ' పెట్టే కొత్త పద్ధతి

లండన్, డిసెం 19

స్టెయిన్‌లెస్ స్టీల్ సామాన్లకు మెరుగుపెట్టే కొత్తపద్ధతిని యునైటెడ్ కింగ్డమ్‌లోని ఒక సంస్థ కనిపెట్టినది. ఛార్లెస్ పి. ఆల్లన్ అనే శాస్త్రవేత్త ఈపద్ధతిని రూపొందించారు. "కళాయి" పెట్టే పద్ధతికి విరుద్ధమైన పద్ధతిలో ఉంటుంది ఇది. పాత్రలూ సామాన్లమీది నొక్కులనూ ఎగుడుదిగుళ్లనూ విద్యుచ్ఛక్తి ప్రవహించే ద్రావకంతో సరిచేస్తారు. మామూలుగా "కళాయి" పెట్టేప్పుడు పాత్రను మొదట ద్రావకంలోముంచి, ఆతరువాత విద్యుచ్ఛక్తి పంపిస్తారు. ఈనగిషీ పద్ధతిలో మొదట పాత్రకేదికి విద్యుచ్ఛక్తిని ప్రసరింపజేసి, ఆతరువాత ద్రావకంలో ముంచుతారు. సుత్తెవంటి వాటితో కొట్టడం ఉండదు కనుక పాత్ర దెబ్బతినదు. రసాయనంపాలును బట్టి ఎంత మెరుపు కావాలంటే అంత మెరుపు వస్తుంది. ఈపద్ధతిలో స్టెయిన్‌లెస్ స్టీల్ భవనాలను కూడా చాలా తక్కువ ఖర్చుతో "పాలిష్" చేయవచ్చు, పని చాలా సులభం.

సరళంగా సంస్కృతభాషను రూపొందించాలి

తిరుపతి విద్వత్‌సభలో వడ్లమూడి సూచన

తిరుపతి, డిసెం 19

"సంస్కృత భాషను సర్వసామాన్యం చేసి ఆ భాషకు తగు సమున్నత స్థానాన్ని ప్రచారాన్ని సమకూర్చడానికి గాను అనేకమైన ప్రాచీనమైన పద్ధతులను విడనాడి భాషను సులభతరం చేస్తూ సంస్కరణతావ్యాకరణము రచించ వలసిన అవసరం ఉన్న" దని 12వ తేదీ సాయంత్రం తిరుమల వసంత మండపంలో జరిగిన విద్వత్సభలో వాఙ్మయ మహాధ్యక్ష శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు సూచన చేశారు.

12వ తేదీన జరిగిన మూడవనాటి విద్వత్సభకు అఖిల భారత సంస్కృత భాషా కమీషన్ చెయిర్మన్ శ్రీపతంజలి శాస్త్రిగారు అధ్యక్షత వహించవలసియుండగా వారు కారణాంతరాల వల్ల రానందున శృంగేరీ పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్యులవారు అధ్యక్షత వహించారు సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమైన యీ విద్వత్సభ ప్రారంభంలో శ్రీ శంకరాచార్యులవారు "అద్వైతము" గురించి ఉపన్యసించారు. అనంతరం 5 గంటలకు సంస్కృత వ్యాకరణం గురించి వాక్యార్థం ప్రారంభమైనది. "వా౹" శబ్ద సాధుత్వ విషయమై పతంజలి శేఖర కారాదులు చేసిన చర్చలను నలుగురు పండితులు పునరావృత్తిగా సంస్కృతంలో చర్చింప సాగారు. ఆ చర్చ మధ్యలో వాఙ్మయ మహాధ్యక్ష శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు కల్పించుకొని అధ్యక్షులు శ్రీ శంకరాచార్యుల వారి సన్నిధికి వెళ్ళి "సంస్కృత భాషను ప్రాచీన కాలంలో వలె ఉన్నతస్థితికి తీసుకొని రావాలి. ఆ భాష సర్వసామాన్యంగా రూపొందే టట్లు, అందరికీ అందుబాటులో వుండేటట్లు, సరళ స్వరూపాన్ని పొందేటట్లు చేయవలసిన అవసరమున్నది. సంస్కృత భాషను ప్రచారం చేసి దాన్ని పునరుద్ధరించడంరూపంగా మన సంస్కృతిని ఉద్ధరించాలి. అందుకు తగుమార్గాలను పండితు లన్వేషించాలి" అని మంత్రి శ్రీ చంద్రమౌళి గారు మొన్న యిక్కడ విజ్ఞప్తి చేశారు గదా! ప్రాచీన కాలంలో జరిగిన చర్చలన్నిటిని తిరుగదోడుకొని "వా౹" శబ్దం గురించి చర్చిస్తూ కూర్చుంటే ప్రయోజనమైనా వుంటుందా? శ్రీ చంద్రమౌళిగారి విజ్ఞప్తిని అనుసరించి సంస్కృత భాష నెలా సరళం చేయాలో దానెలా సర్వసామాన్య భాషగా రూపొందించాలో అందరూ చర్చించితే ప్రయోజనం ఉంటుందేమో! అలోచించవలసిం"దని విజ్ఞప్తి చేశారు. అధ్యక్షులు శ్రీ గోపాల కృష్ణయ్యగారి విజ్ఞప్తిలో నున్న సామంజస్యాన్ని గుర్తించి, సంస్కృత భాష ఉద్ధరణకు ప్రచారానికి జరగవలసిన కార్యక్రమమేమిటో మీ అభిప్రాయాలను వెల్లడించ వలసినదని శ్రీ గోపాల కృష్ణయ్యగారిని కోరినారు. అనంతరం శ్రీ గోపాల కృష్ణయ్యగారు అధ్యక్షుల అనుమతిపై సంస్కృత భాషలో ఉపన్యసిస్తూ ప్రాచీన కాలంలో సంస్కృత భాష పొందిన ఔన్నత్యాన్ని వివరించి ఈనాడు ప్రభుత్వాదరణ లేక ప్రజాభిమానం కొరవడి ఎటువంటి దుస్థితికి వచ్చినదో స్పష్ట పరచారు. ఈ దుస్థితిని పోగొట్టి సంస్కృత భాషకు వివుమైన ప్రచారాన్ని సమకూర్చి ఆ భాషను సరళము సులభ తరముచేసి క్లిష్టతను పోగొట్టి వ్యాకరణాలను సంస్కరించి క్రొత్తగా రూపొందించ వలసిన అవసరమున్నదని పేర్కొన్నారు. ప్రాచీన వ్యాకరణ నియమాల్లోని కొన్నిటిని తొలగించి భాషను సరళం చెయ్యడం ద్వారా కొంత క్లిష్టతను తొలగించాలని యీ క్రింది సంస్కరణలు సూచించారు.

1. వాక్య ప్రయోగం చేతనే పౌనః పున్యార్థబోధనం జరిగేటట్లు చూచి యజీలుజంత ప్రయోగాలను పరిత్యజించాలి. శాస్త్ర కారులచేత గణకార్య అనిత్యత్వంపేర్కొనబడింది. కాబట్టి తిఙ్మతాంతాలైన సర్వధాతువులను శబ్ద కంఠాలుగానే విధించాలి.

2. వాచా, నీళా, దిశా ఇత్యాది ప్రయోగాలుండడంవల్ల సుబంతాలైన సమస్త పులింగపదాలను అగంతాలుగానే పరిగణించాలి.

3. అతి క్లిష్టాలు కఠిన తరాలు దీర్ఘతమాలు అయిన సమాసాలను తద్ధిత ప్రత్యయాంత ప్రయోగాలను నియమంగా విడిచి పుచ్చాలి. "సమర్థానాం ప్రథమాద్వా"అని ప్రాచీనులు వైకల్పిక దర్శనం చేతనే వాక్యాల సులభ బోధకత్వాన్ని పేర్కొన్నారు గదా!

4. సమస్త ధాతువులు "సర్వితః" తాలు గానే ప్రయోగింప బడాలి అందువల్ల "తవ బాధతి బాధతే" ఇత్యాదుల్లోని పరస్మైపద ఆత్మనే పదప్రయోగ క్లిష్టత్వం నశిస్తుంది.

5. పాణినీ ధాతు పాఠంలో పఠింప బడకుండా ఉన్నవి. సౌత్రి ధాతువులు వైదిక ధాతువులు, తదితర ధాతు రూపాలు పరిశ్రమతాలుగా వున్నాయి. అనత్యుపయోగకాలైన ఈ ధాతు వుల నన్నింటినీ వర్జించాలి. నేటి భారతదేశం ఓడలు, రైళ్ళు, విమానాలు మొదలైన వాటిద్వారా దూరతరాలైన దేశాలకు సయితం అతి సన్నిహితమైనది గా అభివృద్ధి చెందుతున్నది. అందువల్ల అదృష్ట పూర్వాలైన నూతనంగా వ్యవహారగతా లౌతున్న అనేకాలైన రూపాలకు క్రొత్త ధాతురూపాలను కల్పించుకోవాలి ఈ కల్పనకూడా "వర్ధతేచ ధాతుగణః" అన్న వామనునివచనానికి అనుగుణమైనదేగాని ప్రాచీన సంప్రదాయాలకు విరుద్ధమైనదేమీకాదు.

6 ద్వివచనం నిర్దాక్షిణ్యంగా పరిత్యజింప బడాలి.

7. అతి ప్రసిద్ధాలైన "రైల్వే" మొదలైన అన్య దేశ్య పదాలను యథా తథాలు గా పరిగ్రహించాలి అందువల్ల "ధూమ్రశకటం" మొదలైన భాషాంతరీకరణ కృతక సంస్కృత శబ్దసృష్టితో పని ఉండదు ప్రాచీన కాలంలో "పిక, నేమ కపింజలాది అన్యదేశ భాషా పదాలను సంస్కృతంలోకి పరిగ్రహించారు గదా! "హిత్వాహోలామభిమతరసాం" అన్నపుడు కాళిదాసు దేశభాషా పదమైన "హోలా" శబ్దాన్ని ప్రయోగించడం జరగగా వామనుడు "అతిప్రయుక్తం దేశ భాషా పదం" అన్న సూత్రంలో "హోలేతి దేశభాషా పదమప్యతీవ, కవి ప్రయోగాత్ సాధు॥" అని సాధుత్వాన్ని పేర్కొన లేదా! ఐనప్పుడు హైడ్రోజన్ బాంబు మొదలైన వాటికి ఉదజనివంటి పరివర్తన రూపాలు కల్పించవలసిన అవసరం లేదు గదా! ప్రాచీనం వ్యాకరణాల్లో పెక్కుచోట్ల వైకల్పికరూపసిద్ధి పేర్కొనబడింది. వాటిలో కొన్నిటిలో వైకల్పికత్వం నశించి గత వెయ్యి సంవత్సరాల సాహితీచరిత్రలోనూ నిత్యత్వం రూపొందింది. ఈ పరిణామాలనుగుణంగా వైకల్పికత్వాన్ని పరిత్యజించి నిత్యత్వాన్ని పరిగ్రహించాలి. ఉదాహరణకు "యరోను నా నేను నానికోవా." "యరోనా నా నేను నానికోవా." మొదలైన సూత్రాలు సాధింపబడే ఏతద్ధుమారి - సరిన్నికట - ఉద్మార - పాన్నగ ప్రగ్నిచయ - వాగ్మనోహర - వాస్తారి - జగర్ధిత - కుకుబ్జాస్తి - మొదలైన రూపాలను పరిత్యజించి కేవల అనునాసిక రూపాలనే పరిగ్రహించితీరాలి. కాగా పై వైకల్పిక సూత్రాలను నిత్యసూత్రాలుగా మార్చ వలసిన అవసరమున్నదన్న మాట.

ఇటువంటి సంస్కరణలతో దాదాపు రెండు సంవత్సరముల నుంచి పాణినీ సూత్రరచనా పద్ధతి ననుసరించి సంస్కృతాన్ని సంస్కరించి సరళంచేస్తూ కొత్త వ్యాకరణాన్ని రచియించుతున్నాను. ఇప్పటికి దాదాపు 1800 సూత్రాలు రచియించాను అని శ్రీ గోపాల కృష్ణయ్యగారు తమ సంస్కరణ వాదాన్ని వివరించారు. అనంతరం ఆధునిక రాజకీయ పరిణామాల వల్ల భాషా వ్యవస్థలో ఏర్పడుతున్న నష్టాన్ని ఈ క్రింది విధంగా వివరించారు.

సంస్కృత భాషా సంగోపనంలో, సంవర్ధనంలో-సంరక్షణలో - ఆంధ్రులు పూర్వకాలంలో ఇప్పుడు గూడా భారతీయులందరికంటే ప్రముఖ పాత్ర వహించారని చెప్పడానికి నేను గర్విస్తున్నాను. సంస్కృత భాషను ఆంధ్రులుచ్చరించినంత స్పష్టంగా స్వచ్ఛంగా ఇతరులెవ్వరూ ఉచ్చరించలేరు. ఉత్తరదేశీయుల సంస్కృత భాషోచ్చారణలో అనేక భేదాలు కల్పించబడినాయి. పండితులు కూడా శబ్దోచ్చారణలో "శషసర్" అనే మహేశ్వర సూత్రాన్ని పరిత్యజించి వేశారు. దంత్యాక్షరాన్ని, మూర్ధన్యాక్షరాన్ని, తాలవ్యసకారంగానో, అన్నిటినీ షకారంగానో ఉచ్చరిస్తారు. కేవలం యిటువంటి ఉచ్చారణ భ్రష్టత్వమే కాదు శబ్దార్థ విషయంలో సయితం చాల అంతరం కన్పిస్తుంది. హిందీ భాషను రాజ భాషగా రూపొందిస్తున్నందుకు మా కెటువంటి అభ్యంతరం లేదు. కాని సంస్కృత భాషకు అపభ్రంశంగా రూపొందిన ఈ హిందీ భాష సంస్కృత భాషనే రూపుమాపుతున్నదేమో "అని మా భయం. కేవలం సంస్కృత భాషనే కాదు స్వచ్ఛ సంస్కృతభాషతో కలిసి రూపొందిన ఆంధ్ర భాషను సయితము భ్రష్ట పరుస్తున్నది. సాగర శబ్దానికి సంస్కృతాంధ్రాలలో సముద్రమని మాత్రమే అర్థమున్నది. కాని దీనికి "తటాక" మనే అర్థం హిందీలో వున్నది. తెలుగులో లేక పోయినా ఆంధ్రుల కిష్టం లేకపోయినా "నాగార్జున" సాగర్ రూపంగా బలవంతంగా తటాకార్థంలో సాగరశబ్దం తెలుగులో ప్రవేశించింది. అట్లాగే సంస్కృతాంధ్రాలలో "వితంతు" శబ్దానికి "విధవ" అనే అర్థం ప్రసిద్ధంగావున్నది. కాని "వైర్‌లెస్, ఆఫీసు "అన్నపుడు హిందీ భాషీయుల "వితంతు కార్యాలయ" శబ్ద సృష్టితో రూఢివిరుద్ధంగా తన్త్రీ వాచకత్వంతో "వితంతు" శబ్దం వ్యవహరింపబడుతున్నది. ఇటువంటి సందర్భాల్లో విస్పష్టంగా-నిశ్శంకగా-అఖిల భారతీయులకు అర్థమయ్యే "నిస్తంత్రీ" శబ్దాన్ని ప్రయోగించడానికి ఔత్తరాహులంగీకరించకుండా మూర్ఖత్వాన్ని చూపుతున్నారు. "గ్రామోద్యోగులు" అంటే తెలుగు వారు కరణాలను, మునసబులను పరిగ్రహిస్తారు. కాని హిందీ ప్రభావంతో "విలేజీ యిండస్ట్రీస్ ట్రైనింగ్ సెంటర్ "అనడానికి" గ్రామోద్యోగి శిక్షణకేంద్రము "వంటి పదాలు ఆంధ్ర రాజధానిలో తెలుగు బోర్డు రూపంలో అవతరించాయి. ఇటువంటి వాటిని చూచిన తెలుగువారు" గ్రామకరణాలకు మునసబులకు శిక్షణ నిచ్చే కేంద్రం "కాబోలు అనుకొంటున్నారు. స్వచ్ఛమైన సంస్కృత పదాలతో గ్రామ పరిశ్రమల శిక్షణ కేంద్రం" వంటి పేర్లు పెడదామని అధికార వర్గాలు ఆలోచించడంలేదు ఇదేవిధంగా "గ్రామ సుధార్" (సిటీ యింప్రూవ్‌మెంట్ బోర్డు) "లోకకర్మ కార్యాలయం (పి డబ్ల్యు. డి. ఆఫీసు") వంటి పదాలను అక్రమంగా తెలుగులో ప్రవేశపెడ్తున్నారు. సక్రమమైన పదాలతో "పట్టణాభివృద్ధి సంఘం" వంటి విస్పష్టార్థక శబ్దాలనైనా రూపొందించు దామన్న యోచన అధికార వర్గాల్లో కలగడంలేదు. భ్రష్టమైన హిందీ సంస్కృతం వల్ల స్వచ్ఛమైన తెలుగు సంస్కృతాంశికి తగులుతున్న దెబ్బను పండితులుగుర్తిస్తున్నట్లే కనపడదు. అవాంఛనీయమైన ఇటువంటి దుస్సంస్కృతాన్ని నిరోధించకపోతే మన భాషకు ముమ్ముందెంతైనా ప్రమాదం వాటిల్లగలదు" అని స్పష్టీకరించారు శ్రీ గోపాల కృష్ణయ్యగారు.

చక్కెరపై కంట్రోలు ఎత్తివేసే సమస్య

ప్రభుత్వం పరిశీలిస్తుందని లోకసభలో థామస్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 19

కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎ ఎం. థామస్ నేడు లోకసభలో శ్రీ జాధవ్ ప్రశ్నకు జవాబిస్తూ చక్కెర కంట్రోలు మీద తొలగించాలనే అంశానికి సంబంధించిన మొత్తం ప్రశ్న ప్రభుత్వంచే పరిశీలించ బడుతుందన్నారు,

చక్కెర పరిశ్రమకు రక్షణ కల్పించటమనే ప్రశ్న లేదనీ, కొన్ని రాష్ట్రాలలో ధరల్ని నిర్ణయించడమే జరగవలసి ఉందనీ ఆయనన్నారు.

చాలమంది కంట్రోలును ఎత్తివేయాలంటున్నారు. ఈ అంశం మొత్తం పరిశీలించ బడాలి. ఆ తరువాతనే అంతిమ నిర్ణయాన్ని గైకొనాలి.

1961-62 సంవత్సరానికి చెరకు కనీసధరను గురించి వచ్చే ఫిబ్రవరి లేక మార్చిలో ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ థామస్ అన్నారు.

కాంగో పార్లమెంటును తిరిగి సమావేశ పర్చాలి

సమితిలో బ్రిటన్, అమెరికాల తీర్మానం

ఐక్యరాజ్యసమితి, డిసెం 19

గత సెప్టెంబర్‌లో సైన్యాధిపతి కల్నల్ మొబుటు తిరుగుబాటుచేసి ప్రభుత్వాన్ని వశపర్చుకొన్న నాటినుండి పని చేయకుండా పోయిన కాంగో పార్లమెంటును తిరిగి సమావేశ పర్చాలని బ్రిటన్, అమెరికాలు గేదు సమిష్టిగా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు

రాజీ నిమిత్తం ప్రెసిడెంట్ కాసవుబు జరుపనున్న "గుండ్రిబల్లె" సమావేశం అంతర్గత కలహాల్ని శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరిస్తుందనే ఆశాభావాన్ని జనరల్ అసెంబ్లీ వెలిబుచ్చాలనికూడా వారుకోరారు.

ఆ చర్చలలో కాంగోలో ఐక్యత ఏర్పడగలదనే ఆశాభావాన్ని కూడ తీర్మానం వెలిబుచ్చుతున్నది.

మలేరియా-బోదకాలు వ్యాధులు

నిర్మూలనకార్యక్రమం గట్టిగా అమలుజరగాలని రాష్ట్ర గవర్నర్ ఉద్బోధ

హైద్రాబాద్, డిసెం 19

మలేరియా వ్యాధి నిర్మూలనకు చేపట్ట బడిన స్కీములు విజయవంతం కాగలవని గవర్నర్ భీమసేన్ సచార్ తమ విశ్వాసాన్ని వెల్లడించారు.

అఖిల భారత మలేరియా మరియు బోదకాలు వ్యాధి కార్యకర్తల వార్షికసమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్ర గవర్నర్ ఈ వ్యాధుల నిర్మూలన సాధారణమైనది కాదన్నారు. శిశు మరణాలలో 10 నుండి 15 శాతం మలేరియా వ్యాధి వల్లనే జరుగుతున్నాయని స్త్రీ పురుషులలోను ఈ వ్యాధి కల్పిస్తున్నదని వివరించారు.

సమీకృత ప్రజారోగ్య కార్యక్రమాల ఫలితాల అనుభవించే 92 దేశాలలో భారత దేశం ఒకటి. అంతర్జాతీయ సంస్థలు ఇందుకు తోడ్పడుతున్నాయి అని అన్నారు.

భారత దేశం వైద్య విజ్ఞాన విషయంలో ఆశించినంతగా అభివృద్ధి చెందుట లేదు. వైద్య శాస్త్ర పరిశోధనలు వ్యాధుల నిర్మూలనకు అనుగుణంగా తోడ్పడుతవి.

మలేరియా వలెనే ఫైలేరియా వ్యాధి గూడా భయంకరమైనది. దేశపు పలు ప్రాంతాలలో ముఖ్యంగా ఆంధ్రకోస్తా జిల్లాలోను బోదకాలు వ్యాధికి చాలా మంది గురిఅవుతున్నారు. ఈ వ్యాధి నిర్మూలనకు గూడా తగు కృషి జరుగాలి.

ఒంగోలు కళాశాల విద్యార్థుల సమ్మె

విద్యార్థి ప్రతినిధుల మహాసభల ఆదేశానుసారం

(మా. వి.)

ఒంగోలు, డిసెం 19

ఒంగోలు చివుకుల శ్రీరామ శర్మ కళాశాల విద్యార్థులు యీ నెల 15వ తేదీ ఉదయం నుండి శాంతియుత సమ్మె చేస్తున్నారు. ఇటీవలనే విజయవాడ పటణము నందు జరిగిన విద్యార్థి ప్రతినిధుల మహాసభల ఆదేశానుసారం యీ సమ్మె ప్రారంభింపబడినట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా వచ్చిన సమాచారం వలన తెలుస్తోంది.

విశ్వవిద్యాలయము వారు తమ న్యాయమైన కోర్కెలను అంగీకరించినచో యీ నెల 15 వ తేదీ నుండి సమ్మె చేయుటకు, ఆంధ్ర విశ్వవిద్యాలయము కళాశాలల విద్యార్థి ప్రతినిధుల మహాసభలలో తీర్మానించునట్లు కూడా తెలియవచ్చింది.

సమ్మె ప్రశాంతంగా కొనసాగుచున్నది. విద్యార్థులతో సహా మొత్తంకళాశాల విద్యార్థులు 425 మంది సమ్మెలో పాల్గొన్నారు.

కళాశాల తెరచేయుంచబడినది.

పటన్ చెర్వులో పారిశ్రామిక ఎస్టేటు

సాధనకు పారిశ్రామిక వేత్తల కృషి

హైద్రాబాద్, డిసెం 19

పటన్ చెర్వులో ప్రయివేటు వ్యక్తుల తోడ్పాటుతో పారిశ్రామిక ఎస్టేటు వెలయగలదు. కొందరు పారిశ్రామిక వేత్తలు ఈ ఎస్టేటును నెలకొల్పుటకు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ప్రాంతంలోనైనా కనీసం 25 మంది పారిశ్రామిక వేత్తలు ముందుకువస్తే ఇట్టి ఎస్టేట్ల నిర్మాణానికి తోడ్పడుటకు నిర

పశుగ్రాసం బాగా పెరిగియున్నట్టి 212 ఎకరముల 29 గుంటలభూమి

వేలం అమ్మకము

నగరమునకు 15 మైళ్ళ దూరములో పంపాబాద్ సమీపమున నార్ఖోరా గ్రామములో కంచబాలమ్ రాయ్ అను పేరుతోగలదు. సుల్తాన్ జహాన్ బేగం వెర్సెస్ జహీర్ యార్ జంగ్ లేదు నెం.7 of 1958 యొక్క హైకోర్టు ఉత్తరువు ప్రకారము 25-12-1960 ఆదివారం సా॥ 2-00 గం॥ వేలములో విక్రయించబడును.

పై నుదాహరించిన వివరములు గల భూమివద్ద మాచే యెక్కువ పాటదారునకు విక్రయించబడును.

వివరములుగల కరపత్రములు పంచిపెట్టబడుచున్నవి.

జె. మూసా అండ్ సన్స్,
అక్షనీర్స్ ఫోన్ నెం. 5111.

డెట్‌తో అవి తెల్లగా మిక్కిలి శుభ్రముగా బాగుగా ఉతుకవచ్చును.

డెట్-నూలు, నైలాన్, ఉన్ని, పట్టు వంటి అన్ని గుడ్డలను ఆశ్చర్యము గొలుపు నట్లు శుభ్రపరచును.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్, లిమిటెడ్, బొంబాయి

ఆకాశవాణి

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

బుధవారం డిసెంబర్ 21

ఉ॥ 6-30 సుప్రభాత్: 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 సోరి శ్రీనివాస శర్మ: వయొలిన్, 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 10-35 క్రికెట్ వ్యాఖ్య, 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం, 1-30 శాస్త్రీయ సంగీత్. 1-50 తె-వా, 2-00 సరోద్, 2-10 ఉ.వా, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2-50 క్రికెట్ వాఖ్య, 3-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాలలకు, 4-15 క్రికెట్ వ్యాఖ్య, 4-45 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 అదాన్ పిర్దాన్, 7-30 "వార్తావాహిని" 7-40 విరామ సంగీతం, 7-45 విజ్ఞానశాస్త్ర పరిశోధన,సమీక్ష బి. వి. రమణరావు, 7-55 డాక్యుమెంటరీ చిత్రాల సమీక్ష: 8-00 ఎండమావులు నాటిక రచన: బి. వి. సుబ్రహ్మణ్యం, 8-30 ఆంగ్లంలో ప్రసంగం, 8-40 కుమార్ పిస్సే: 9-00 ఆం-వా, 9-15 ఉర్దూలో వార్తలు, 9-30 ఢిల్లీనుండి రిలే, 10-00 కుమార్ పిస్సే; 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హాయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86మీ(9720 కిలోసై)

మ॥ 10-25 హైదరాబాద్ ఎ వలె' 2-10 జి. ఎస్. బాల సుబ్రహ్మణ్యం, 2-20 సోరి శ్రీనివాస శర్మ 2-50 హైదరాబాదు ఎ వలె, 3 20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె, 4-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 సంగీత నాటక గీతాలు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తిరంజని, (హైదరాబాదు నుండి రిలే) 7-00 తె-వా, 7-45సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళా సమాజం, (హైద్రాబాద్ నుండి రిలే), 1-30 సంగీత గోష్ఠి: 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

3-30 బిస్మిల్లాఖాన్: షహనాయ్, 3-45 ఉన్నత పాఠశాలలకు (హైద్రాబాద్ నుండి రిలే), 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వార్తావాహిని, (హైదరాబాద్ నుండి రిలే), 7-40 లలితసంగీతం: 8-00 హైదరాబాదు ఎ వలె, 8-30 వాద్య సంగీతం 8-45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం, 9-30 ఢిల్లీ నుండి రిలే, 10-00 మేడూరి నరసింహారావు;వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రు. 6/- రిస్ట్ వాచీ



15 జువల్సు రిస్టు వాచ్ చైన్ సిస్టంతో 10 సంవత్సరముల గ్యారంటీ యివ్వబడినట్టిది రు. 6/- లకే లభించును.

పోస్టేజి రు. 1 25 అదనం.

నోటు:- సరైన అడ్రసును ఇంగ్లీషు పెద్ద అక్షరములలో వ్రాయండి.

London Trading Agency,
(G. P.) P. O. A. T. Mill
DELHI.

దేశీయ, విదేశీయ విచక్షణ లేదు

పరస్పర ప్రయోజనానికై భారత వ్యాపారులు, విదేశీ పెట్టుబడిదార్ల పొత్తు

మురార్జీ దేశాయ్ వివరణ

కలకత్తా, డిసెంబర్ 19

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీమురార్జీదేశాయ్ నేడిక్కడ అసోసియేటెడ్ వాణిజ్యమండలి వార్షిక సర్వసభ్యసమావేశంలో ప్రసంగిస్తూ దేశీయ, విదేశీయ పరిశ్రమలు, సంస్థలపట్ల విచక్షణచూపాలని భారత ప్రభుత్వం అనుకోవడం లేదన్నారు.

అయితేభారతదేశంలో పనిచేస్తున్న విదేశీ సంస్థలు జాతీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని అయనసూచించారు.

ఈదేశంలో పెట్టుబడి పెట్టాలనే శ్రద్ధ విదేశాలలో ఎక్కువగా ఉందనీ యీసందర్భంలో పరస్పర ప్రయోజనానికై భారతీయవ్యాపారులు విదేశీ పెట్టుబడిదార్లతో పొత్తుపెట్టుకొంటున్నారనీ ఆయనన్నారు.

దేశంలో పన్నులభారము చాలా ఎక్కువగా ఉందని వాణిజ్య మండలి అధ్యక్షుడు చెప్పినదానితో తాను ఏకీభవించనని శ్రీమురార్జీ అన్నారు. పెట్టుబడిని ప్రోత్సహించడానికై పెట్టుబడిదార్లకు వివిధ రీతుల ఆర్థిక సహాయం చేయబడుతుందనిఆయనన్నారు.

కొన్ని దేశాలలో భారతదేశంలో కంటే తక్కువ పన్నులుండవచ్చునని, కాని పన్నుల విషయమై ఎవరితోనూ పోటీకి దిగాలని తామనుకోవడంలేదనీ ఏదేశంయొక్క ఆర్థిక విధానమైనా అనేక అంశాలకు లోబడి ఉంటుందనీ అన్నారు.

మన పన్నుల విధానం నిర్దుష్టంగా ఉందని విదేశీ పెట్టుబడి స్వేచ్ఛగా రావడాన్నిబట్టి అవగత మౌతున్నదని ఆయనన్నారు.

అయితే విమర్శకు అవకాశంఉండవచ్చుననీ, ఏదైనా నిర్దిష్టమైన పన్నును పరిశీలించవచ్చుననీ అయనన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి

నిర్వాహక స్థాయిసమితి సభలు

గుంటూరు, డిసెంబర్ 19

ఈమధ్య జరిగిన ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యనిర్వాహక స్థాయి సమితి సభలకు ఆయుర్వేదాచార్య శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రిగారు అధ్యక్షతవహించారు.

ఆంధ్రప్రదేశ్ లో ఆయుర్వేద ఉద్యమము కార్యాచరణలోగల కార్యక్రమమును గురించి ప్రధాన కార్యదర్శి శ్రీకవిరాజమోహన్ నివేదిక సమర్పించారు. నివేదికలో ఆంధ్రలోని ఆరోగ్య ప్రచారము, శిక్షణా కేంద్రములు, రిజిస్ట్రేషనుకు సంబంధించినఅత్యవసర విషయములను వివరించారు.

వివిధ విషయములపై చర్చించిన తరువాత ఈక్రింది తీర్మానములు ప్రధాన కార్యదర్శి శ్రీకవిరాజమోహన్ ప్రతిపాదించగా సభవారు ఏకగ్రీవముగా ఆమోదించి ఈనెల 26 వ తేదీన హైదరాబాదులో జరుగనున్న బోర్డు మీటింగునకు అందజేయవలసిదని ప్రధాన కార్యదర్శిగారిని ఆదేశించారు.

విద్యార్థుల శిబిరాలు

హైదరాబాద్, డిసెం 19

డిసెంబర్ 24 వ తేదీ ఉదయం పది గంటలకు మేడ్‌చల్‌లోనూ, చేరియాల (వరంగల్ జిల్లా) లో డిసెంబర్ 23 వ తేదీ సాయంత్రం 6 గంటలకు విద్యార్థులకు శిబిరాలు ఏర్పాటు చేయబడినవి. ఆంధ్రప్రదేశ్ భారత యువక సమాజ్ యీ శిబిరాల్ని నిర్వహిస్తున్నది. హోంమంత్రి శ్రీ మందుముల నరసింగరావు మేడ్‌చల్ శిబిరానికీ లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా అత్మణ్ చేరియాల శిబిరానికీ ప్రారంభోత్సవము చేశారు.

.....

కొత్తకోట గ్రామములో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము

(మ.వి.)

బంగోలు, డిశం 19

మద్దిపాడు పంచాయతీ సమితి ఆధ్వర్యమున కొత్తకోట గ్రామములో 3 రోజులపాటు గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము యేర్పాటు గావింపబడెను.

శిబిరము ప్రారంభోత్సవమున పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ మోపర్తి పున్నయ్య సభకు అధ్యక్షత వహించిరి. బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసరు శ్రీ ఎ. పున్నయ్య మాట్లాడుచూ, శిక్షణ శిబిర నిర్వహణ ఆశయములను, ఉద్దేశ్యముల వివరించినారు. రష్యా-భారతదేశములమధ్య గల సహృద్భావం పెంపొందగలదని ఆశిస్తున్నామన్నారు.

శ్రీ నాగిశెట్టి రంగారావు తెలుగులోకి అనువదించినారు.

శ్రీ రాజాజీ జయంతి

పామర్రు, డిసెం 19

శ్రీ భారతీ సమితి ఆధ్వర్యమున డిశంబరు 9వ తేదిని శ్రీ దత్తాత్రేయ విద్యాలయంలో శ్రీ రాజాజీ 89 వ జన్మదినోత్సవం జరిగింది. సభకు శ్రీ చాగంటి శరభయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గా మల్లికార్జునరావు, టి. వీరాంజనేయులుగార్లు శ్రీ రాజాజీ వక్తలు మహామేధావులు, దేశభక్తులని కొనియాడారు, ఆయురారోగ్య ఐశ్వర్యముల నొసంగ భగవంతుని ప్రార్థించారు.

లేఖావళి

వేతనాలలో కోత

ఆర్యా!

నేనొక ఉపాధ్యాయుడను. 16-8-58 నాడు నా అపాయింట్ మెంటు అయినది. అప్పటి నా గ్రేడు 45-90/40 అప్పటినుండి 1-7-59 వరకు 83 రూ॥ లు జీతము వచ్చెడిది. తర్వాత 1-7-59నాడు 42-54/40 గ్రేడ్‌లోనికి ట్రాన్సఫర్ చేసినారు. అయితే 1-11-58 కన్న ముందు వారు 45 90/40లో నున్నవారికి 47 బేసిక్ పే, 84 డి. ఏ. 4 సి. ఎ. చొప్పున క్రొత్తపేస్కేళ్ళ ఫిక్సేషన్ జరిగి దానిప్రకారముగా 8 నెలలకు 16 రూ. అరియర్సుకూడ వచ్చినవి కాని 1-11-58 తర్వాత 42-54/40 లోనున్నవారికి 90 రూ॥ లు బేసిక్ పే 90 డి ఏ 4 సి. ఏ. ఇవ్వవలెనన్న క్రొత్తస్కేళ్ళ ప్రకారము నా జీతము 85 నుండి 84 వరకు మారినది. ఇది ఒకటి. రెండవది నాకు ట్రాన్సఫర్ అగుటతోడనే అప్పుడు వచ్చుచున్న 88 జీతమునుండి 5 రూ॥లు అడ్‌హాక్ కోసి 78 చేసినారు. తర్వాత 18 నెలలకు అనగా 1-7-59 నుండి 1-8-60 వరకు 84కన్న ఎక్కువగా ఇచ్చిన రూ॥ లు. క్రొత్త పేస్కేళ్ళ లెక్కప్రకారము ఇచ్చే 84 నుండి ప్రస్తుతము నెలకు 15 రూ॥ ల చొప్పున కోసి 49 రూ॥ లు జీతము యిచ్చుచున్నారు. నా ఒకస్నేహితుడు ఇదే 42-54/40 ఉండి 31-60 లోకి మార్చబడి 64 సరిగా తెచ్చుకుంటున్నాడు. మరొక స్నేహితుడు ఇదే 42-54/40 గ్రేడులోనుండి 80-60 లోకి మార్చబడి 78 రూ॥ లు జీతము తెచ్చుకొనుచున్నాడు. ఈ ముగ్గురును ఒకేగ్రేడ్ ఒకే క్యాటగరికి చెందినవారము. ఒకే ఆఫీసునుండి (ఏ. జి.) మా బిల్లులు పాస్ అవుతాయి. అయినా కూడ ఒకరికి 78, ఒకరికి 64 మరి నాకు 64 నుండి రు. 15 కోయుట ఇట్లుతలకొక రూల్ ఉంటుందా? ఇట్లు చేయుటలో అర్థమేమి? విద్యాశాఖ అధికారులు విచారించవలెననిప్రార్థించుచున్నాను.

ఇట్లు

ఒక ఉపాధ్యాయుడు

సికింద్రాబాద్ | 19-12-60

పోచంపాడు ప్రాజెక్టు క్రింద మునుగగల గ్రామాలు

అయ్యా!

పోచంపాడు ప్రాజెక్టు క్రింద మునిగే గ్రామాదుల గూర్చి ప్రభుత్వమునేనవ ప్రకటన ననుసరించి ఈ గ్రామములలో ఏలాటి గ్రామాభివృద్ధిపనులు చేసినను ప్రభుత్వము వానికి బాధ్యత వహించదని తెలిపితిరి. ఇట్టి ప్రకటన ననుసరించి మేము చెడిన ఇండ్లనుగూడ మరమ్మతు చేసుకొనక గడుపుచున్నాము. నూతన భవనముల నిర్మాణము వ్యవసాయాభివృద్ధి పనులనుగూడ చేయలేని దుస్థితిలో ఉన్నాము. క్షణక్షణాభివృద్ధి గాంచుచున్న ఇట్టిరోజుల్లో ప్రభుత్వము మమ్మెంత కాలము వెనుకబడి యుండునని చెప్పగలదో తెలియదు ప్రభుత్వం ప్రకటనగావించి దాదాపు అయిదు సంవత్సరములు గడిచెను గాని ఈ నీట మునిగే గ్రామాదులకు మావిజా విషయము ఎట్లాటిచర్య వహించుట కనిపించదు. ప్రాజెక్టుని నిర్మాణమునకు పూర్వమునుండియే ఈ గ్రామాల వారికి రిజర్వు ఫారెస్టు ఏరియానుండి భూములు ఇప్పించి కృతార్థుల గావించుట ఉచితము ఒకవేళ ప్రాజెక్టునిర్మాణమునకు ఆలస్యమున్న యెడల మొదటగావించిన ప్రకటనను ఉపసంహరించుకొనినటుల ప్రభుత్వము పత్రికలద్వార తెలిపిన బాగుంటుంది.

ఇట్లు

గంగారెడ్డి సాంగ్వీ

తా॥ నిర్మల్ జి॥ ఆదిలాబాద్

భాషా పండితులు

ఆర్యా!

శిక్షణపొందిన భాషా పండితులను ప్రభుత్వము శిక్షణపొందిన పట్టభద్రులతో సమానముగా భావించినది. గత పే కమిటీలో గూడ శిక్షణ పొందిన పట్టభద్రులతో పాటు ఫస్టు గ్రేడు భాషాపండితులకు గూడ రు. 90-200 గ్రేడు యివ్వనైనది. గౌరవ నీయులయిన ప్రభుత్వందరెడ్డిగారు, ఆర్థిక మంత్రివర్యులు కేవలము శిక్షణ పొందిన పట్టభద్రులకు మాత్రమే మూడు యింక్రిమెంట్లు అదనముగా యిచ్చుటకు ప్రకటించినారు. కాని అదే గ్రేడులో ఉన్న భాషా పండితులు గూర్చి పేర్కొనలేదు.

కావున 90-200 గ్రేడులోనియుక్తులయిన అన్ని భాషా పండితులకు గూడ అదేవిధముగా మూడు ఇంక్రిమెంట్లు అదనముగా యిచ్చి రు 102 నుండి వేతనం ప్రారంభించుటకు ప్రార్థన.

ఇట్లు

బి. రామలింగం

హిందీ పండితుడు,
దేవరకొండ

ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటు

చిట్ టెండరు నోటీసు

దిగువ పనికి సీల్డు టెండర్లు పి. డబ్ల్యు. డి. రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండి మరియు పేరుపొందిన ఫర్ముల నుండి కోరబడుచున్నవి.

వరుస నెంబరు	పని పేరు	కంట్రాక్టు సుమారు మొత్తం	కంట్రాక్టు ఫారం	ధరావతు సొమ్ము	టెండరు డాక్యుమెంటు వెల	పని పూర్తి చేయు కాలము
1.	సుల్తాన్‌బజారు మాజీ రెసిడెన్సీలో వైద్య కళాశాలలో 'బి' బ్లాకు 3వ అంతస్తు విస్తరణకై కట్టడము.	రు. 1,28,000/-	కె. 2 పీస్‌వర్క్	రు. 3,200/-	రు. 12 24	ఆరు నెలలు

1. టెండర్లు పై ఉదాహరించిన పనికి తేది 12-1-1961 రోజున మధ్యాహ్నము 3-30 గంటల వరకు తీసుకొనబడును
2. టెండర్లు అదే రోజున 4-00 గంటలకు దిగువ సంతకముచేసిన అధికారిచే విప్పబడును.
3. టెండరు ఫారములు, షెడ్యూల్ రేట్లు, స్పెసిఫికేషనులతోసహా కార్యాలయము పనిచేయు సమయములయందు తేది 1-1-1961 నుండి 9-1-1961 వరకు రూ. 12-24 న. పై. ధరకు అమ్మబడును.
4. అగ్రిమెంటు బాండుపై సంతకము పెట్టిన తేదినుండి ఆరు మాసములలో పనిపూర్తి చేయవలయును.
5. ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్లు చూపిన కంట్రాక్టర్లు మాత్రమే టెండరు పెట్టుకొన అర్హులు.
6. మద్రాసు డిపార్టుమెంటు స్టాండర్డు స్పెసిఫికేషను ప్రకారముగా పనిజరుగ వలయును.

సం. (టి. వీర్నాథ్‌రాయ్)

సూపరింటెండింగ్ ఇంజనీయర్, పి. డబ్ల్యు. డి. హెడ్‌క్వార్టర్స్ సర్కిల్, హైద్రాబాద్.

టెండర్ ప్రకటన

నాగార్జునసాగర్ ఎడమ కాలువ: ఆంధ్రప్రదేశ్

నాగార్జున సాగర్ ఎడమ కాలువకు సంబంధించిన యీ క్రింద యివ్వబడిన పనులకై "ఏ" తరగతి కంట్రాక్టర్లనుండి, ఇంజనీయరింగ్ సంస్థలనుండి సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పూర్తి వివరాలు, టెండరు పట్టికలు, స్పెసిఫికేషన్లు, ప్లాన్లు మొదలైనవి. పబ్లిక్ వర్క్సుశాఖా సూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగర్, ఎడమ కాలువ సర్కిల్ మిర్యాలగూడా, కార్యాలయమునుండి సెట్టు 18 అమ్మకపు పన్నుతోసహా కార్టుబిడ్జిపని కొరకు రూ. 16-32, కాలువ పనికి 8-16 రూపాయలు బ్యాంకు డ్రాఫ్టు పే అండ్ అకౌంట్సు ఆఫీసరు II, విజయపురి (ఉత్తరము)నకు డిమాండు డ్రాఫ్టు రూపములో చెల్లించి 11-1-61 తేదీ తరువాత కార్యాలయము పనిచేయు దినములలో, ఉదయము 11 గంటలనుండి సాయంత్రము 4-30 గం॥ వరకు పొందవచ్చును. టెండరు పత్రాలను కోరుతూ వచ్చే దరఖాస్తులు పై కార్యాలయానికి 10-1-61 తేదీలోగా చేరవలెను.

టెండర్లు దిని 19-1-61 తేదీ 3-00 గం॥ వరకు స్వీకరించబడును. అదే దినము సాయంత్రము 4-00గం॥కు తెరువబడును.

వరుస సంఖ్య	పని వివరము	పని పూర్తి కావటానికి గడువు	బయానా ధనము	సెక్యూరిటీ డిపాజిట్టు: అగ్రిమెంటు బాండుపై సంతకము చేయునపుడు దాఖలు చేయవలసిన ధనము
1.	7వ మైలులో 358వ చైనువద్ద కార్టుబ్రిడ్జి నిర్మించుట	12 నెలలు	3102/రూ	3102/రూ
2.	19వ మైలులో 961వ చైనువద్ద కార్టుబ్రిడ్జి నిర్మించుట	,,	2839 ,,	2839 ,,
3.	21వ మైలులో 1079 చైనువద్ద కార్టుబ్రిడ్జి నిర్మించుట	,,	2940 ,,	2940 ,,
4	25వ మైలులో 1267.50 చైనువద్ద కార్టుబ్రిడ్జి నిర్మించుట	,,	2766 ,,	2766 ,,
5.	28వ మైలులో 1474వ చైనువద్ద కార్టుబ్రిడ్జి నిర్మించుట	,,	3278 ,,	3278 ,,
6.	34వ మైలులో 1748వ చైనువద్ద కార్టుబ్రిడ్జి నిర్మించుట	,,	3167 ,,	3167 ,,
7.	38వ మైలులో 1972వ చైనువద్ద కార్టుబ్రిడ్జి నిర్మించుట	,,	2631 ,,	2631 ,,
8.	50/2-51/0 మైలు మట్టిపని	18 నెలలు	11192 ,,	11192 ,,
9.	51/0-51/4 మైలు మట్టిపని	,,	5240 ,,	5240 ,,
10.	51/4-52/0 మైలు మట్టిపని	,,	6204 ,,	6204 ,,
11.	52/0-52/4 మైలు మట్టిపని	,,	3300 ,,	3300 ,,
12	52/4-53/0 మైలు మట్టిపని	,,	6437 ,,	6437 ,,

టెండర్లు పంపువారు యీ క్రింద వ్రాసిన పత్రాలు దాఖలు చేయకోరుచున్నాము.

1. ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్టు
2. టెండరు యిచ్చినవారి వద్ద పనిచేయుచూడున్న మిషనెరీలిస్టు.
3. ఇదివరలో పూర్తిచేసిన పనులు, ఆ పనియొక్క గడువు, మొత్తము విలువ.
4. టెక్నికల్ పనివారున్న లిస్టు.

టెండరు కోరకు చెల్లించిన సొమ్ము తిరిగి యివ్వబడదు.

(బి. సత్యనారాయణ)

సూపరింటెండింగ్ ఇంజనీర్: నాగార్జున సాగర్, ఎడమ కాలువ సర్కిల్, మిరియాలగూడా, నల్లగొండ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

అన్ని విషయములా ఘనమైనది!

నేషనల్ ఎకో

'న్యూ ప్రముఖ్' మోడలు ఎ-731



శ్రావ్యమైన ధ్వని. పొగడైన ఆకారము. ఉత్తమమైన పనితనము ... యీ విశేషాంశములన్నీగల 'న్యూ ప్రముఖ్' రేడియోను మీ దగ్గరలోనున్న నేషనల్-ఎకో వ్యాపారివద్ద నేడే చూడండి!

7 వాల్వుల, 8 బ్యాండుల ఎసి పెట్. శ్రావ్యమైన ధ్వని. బ్యూర్డ్ ఆర్. ఎఫ్. స్టేజి. వార్‌నట్ ఫినిష్‌డైన కళ్ళ క్యాబినెట్. రు. 625.00 నెట్

స్థానిక పన్నులు అదనము

నేషనల్-ఎకో రేడియోలు శ్రేష్ఠమైనవి —

అని మానసూనైట్ చేయబడినవి

నేషనల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్

ఆఫీసు హౌస్. బొంబాయి 4 • 3, మదన్ స్ట్రీట్, కలకత్తా 13 ప్రేజర్ రోడ్, పాట్నా • 1/18, మౌంట్ రోడ్, మద్రాసు 36/79, పిల్వర్ జుబ్లీ పార్క్, రోడ్, బెంగుళూరు సర్కియాస్ కాలనీ, చాంట్లీ హౌస్ రిక్లి • లక్ష్మీపత్ రోడ్, సికింద్రాబాద్

అధికారం పొందిన డీలర్స్:

(1) కాళిదాస్ రేడియోస్
సుల్తాన్‌బజార్, హైదరాబాద్, ఫోన్: 4594

(2) కాళిదాస్ బి. పురోహిత్
6642, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, ఫోన్: 7292

(3) హైదరాబాద్ రేడియో హౌస్,
ఆబిడ్ రోడ్, ఫోన్: 4178.

1938 సం॥ నుండి "ఎకో" రేడియోలకు నియమింపబడిన డీలర్స్:

మా వద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మిసైజు 137 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరాకాండ)
(డెమ్మిసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు- నవల
(తెలుగు అనువాదము)
డెమ్మిసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

మేనేజరు,
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్.

6 వ సంయుక్త వారము
రిపబ్లిక్ ఫిల్మ్స్

కోహినూర్
తా॥ దిలీప్‌కుమార్, మీనాకుమారి
కమ్‌కుమ్.

అశోక్ అజంతా
హైదరాబాద్ సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 6-30, 9-30 గం

జమ్‌ఖుడ్ మహల్
హైదరాబాద్
నేడు 3 ఆటలు: 3-30, 6-3 , 9-30
పాఠ్యపుస్తకములకు అవ్వాన్సు బుకింగ్ గలదు.
నైజాంలో. భగవాన్‌దాస్ లక్ష్మీచంద్-సికింద్రాబాద్ వి డు దల.

2 రోజులు మాత్రమే

దేవదాస్
(తెలుగు)
(కొత్త ప్రింటు)
తా॥ నాగేశ్వరావు, సావిత్రి.

మినర్వా సికింద్రాబాద్.
ఆటలు: 6-0, 9-30.
ఉదయ శ్రీ విడుదల.

(Nima)

టెండరు నోటీసు

కన్కల్ విశాల సహకారపరపతి సంఘము వారి గోదాము కట్టుటకు P. W. D. అప్రూవ్డ్, కంట్రాక్టరులనుంచి 10-1-61 తేదీ లోపుగా టెండర్లు దిగువసంతకము చేసిన వారికి అందజేయవలసినదిగా కోరడమయినది

పర్కి తాలూకా కన్కల్ గ్రామములో

R. S. No. .....స్థలములో గోదాము కట్టుట

సుమారు అంచనా విలువ.....రు. 289 0/-

గోదాము యొక్క ప్లాన్లు ఎస్టిమేట్లు సంఘము ప్రెసిడెంటుగారినుండి ఫారమునకు రు 2/- చెల్లించి పొందవచ్చును టెండర్లు దాఖలు చేయువారు టెండరుతోపాటు రు. 100/- కోరబడిన డిపాజిట్‌ను సంఘములో కాని లేక సంఘము తాలూకు, హైద్రాబాద్ జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులోగాని చెల్లించి సదరు రశీదు టెండరుకు జతపరచి పంపవలెను. టెండర్లు 10-1-1961 తేదీన తెరువబడును.

ప్రెసిడెంట్

కన్కల్ విశాల సహకార పరపతి సంఘం.

నేటి రాత్రి నేటి రాత్రి

అధునాతన సంగీతము, అద్భుత నృత్యములచూచి ఆనందించండి.

ఈగిల్ ఫిల్మ్స్

సింగపూర్

రాయల్ కృష్ణా అలంకార్

హైద్రాబాదు హైద్రాబాదు సికింద్రాబాదు

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥ నేడు 2 ఆటలు: 6-00, 9-30.

మరియు రీగల్-లాతూర్.

(Trupix) —మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

4వ సంయుక్తవారము.

కృష్ణా పిక్చర్సు

దేసింగురాజు కథ

దీపక్ మహల్ రాజేశ్వర్

హైద్రాబాద్. సికింద్రాబాదు

ఆటలు: 6-15 మరియు 9-30 గం॥

శ్రీనివాస్ పిక్చర్ ప్యాలస్ వరంగల్

(Trupix) —శ్రీ ఫిలింస్ రిలీజ్.

5వ సంయుక్తవారము!

విఠల్ ప్రొడక్షన్సువారి:

కనకదుర్గ పూజా మహిమ

తా: కాంతారావు, రాజశ్రీ, బాలకృష్ణ, కృష్ణకుమారి, మీనాకుమారి.

రాహత్ చిత్ర & లక్ష్మి

ఘుషీరాబాదు. సికింద్రాబాదు. వరంగల్.

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

—పూర్ణా రిలీజ్.

ప్రేక్షకుల నాకర్షించి ఆనందపరచు కమ్మని వినోదరస గాఢామయ చిత్రము.

కుటుంబముల వారికి ఉత్తమ సాంఘిక గాథ.

సంగీతా వారి

మామకుతగ్గ అల్లుడు

(తెలుగు)

తా॥ సావిత్రి, రేలంగి, రంగారావు, గిరిజ, పుష్పవల్లి, రమణాచలం, సి. ఎస్. ఆర్, బాలకృష్ణ, సరోజ.

సంగీతం: ఎమ్. ఎస్. ప్రకాష్. దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య.

త దుపరి మార్పు:

సాగర్ మనోహర్

హైద్రాబాద్ సికింద్రాబాద్

(Trupix) —విజయ విడుదల.

రాకపోకలు

హోంశాఖామంత్రి శ్రీ మందుముల నర్సింగరావు, డిసెంబరు 21వ తేదీ ఉదయము రైలుద్వారా పటాంచెరువు, జహీరాబాదు, సంగారెడ్డిలకు వెళ్ళి ఆదేరోజు రాత్రి హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

వ్యవసాయ, కార్మికశాఖలమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి డిసెంబరు 22వ తేదీ సాయంత్రము రైలు దేరి విజయవాడ వెడతారు. అక్కడి నుంచి ఏలూరుకు వెళ్ళి 24వ తేదీ రాత్రి హైద్రాబాదుకు చేరుకుంటారు.

రాష్ట్ర శాసనసభాధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు డిసెంబరు 22వ తేదీ మధ్యాహ్నము రైలు దేరి నందిగామ వెడతారు. అక్కడి నుంచి విజయవాడ వెళ్ళి 27వ తేదీ ఉదయము రాజధానికి తిరిగి వస్తారు.

సాంఘిక సంక్షేమశాఖామంత్రిణి శ్రీమతి మాసుమా బేగం, అంతరరాష్ట్ర పక్షి కాన్ఫరెన్సులో పాల్గొనేందుకు నిమిత్తం డిసెంబరు 23వ తేదీ రాత్రి రైలుదేరి న్యూఢిల్లీ వెడతారు. అఖిల భారత మహిళా మహాసభకు హాజరయ్యే నిమిత్తమై ఆమె అక్కడినుంచి సూరత్ వెడుతుంది. అక్కడ 28వ తేదీనుంచి 31వ తేదీవరకు వుండి జనవరి 1వ తేదీన బొంబాయికి వెడుతుంది. జనవరి 3వ తేదీ ఉదయము హైదరాబాదుకు తిరిగి వస్తుంది.

నేటిరాత్రి నేటిరాత్రి

అంజలి పిక్చర్స్:

ఋణానుబంధం

తా: అంజలి, నాగేశ్వరరావు, రేలంగి, గిరిజ, గుమ్మడి, సూర్యకాంతం.

కమల్

హైద్రాబాదు

ఆటలు: 2-30, 6-0, 9-30.

ప్యారడైజ్

సికింద్రాబాదు,

ఆటలు: 6-00 మరియు 9-30.

—ఈస్టుఇండియా విడుదల

Trupix.

Edited Printed and Published by N. Narotham Reddy MA. for the Golkond Publication Limitd Atthe Golkonda Printing Prees Hyderabad

నగర వార్తలు

శ్రీ కె. శంకరయ్య నిరశనదీక్ష: అరెస్టు

నాంపల్లి రైల్వేస్టేషన్ రోడ్డులోని సర్వే సెటిల్‌మెంట్సు డైరెక్టరు కార్యాలయావరణలో యిక్కడ 8వ సర్వే పార్టీలో పనిచేసిన శ్రీ కె. శంకరయ్య అనే సర్వేయరు యీనెల 16 నుండి నిరశన వ్రతం పాటించారు. ప్రస్తుతం ఆయన కారణాంతరాలవల్ల నిరుద్యోగి అయినందున తిరిగి ఉద్యోగము సంపాదించేందుకు గత్యంతరం లేక నిరాహారదీక్షకు పూనుకొన్నట్లు భావించబడుచున్నది. శ్రీ శంకరయ్య యీకార్యక్రమము సాగిస్తున్నచోట ఆచ్ఛాదనయేమీ లేకుండుటచే పగలు యెండకు, రాత్రిచలి, మంచుకుగురిఅవుతున్నారు. ఈయనపై పోలీసు కాపలాను వుంచబడినట్లు తోస్తున్నది. 19వ తేదీ రాత్రి ఆయనను అరెస్టు చేసినట్లుకూడా తెలుస్తున్నది.

లోగడ వీరు నల్లగొండ జిల్లా మిర్యాలగూడాలోని సర్వేపార్టీలో సర్వేయర్‌గా పనిచేశారని, అక్కడ సర్వేయర్లకు నాలుగైదు నెలలకొక సారి అధికారులు వేతనాలు యిచ్చిన కారణాన యీవిషయాన్ని అధికారుల దృష్టికితెచ్చే సంకల్పంతో నిరాహార దీక్షపూనడం, దానిపై తదితర జిల్లా అధికారులతోక్యంవల్ల ఆయన దానిని విరమించటం జరిగింది. అక్కడ కొంతవరకు సర్వేయర్ల పరిస్థితులు తర్వాత చక్కబడ్డాయని, శ్రీ శంకరయ్యను హైద్రాబాదులోని 8వ సర్వే పార్టికి మార్చి అనంతరం పని నుండి తొలగించినట్లు తెలుస్తున్నది. ఈవిధంగానే శ్రీ శాకుళంలోమరోకరు నిరశనవ్రతం చేస్తున్నట్లు తెలుస్తున్నది

నాల్గవతరగతి ఉద్యోగుల సిటీ సెంటర్

18-12-60 వతేదీన అఖిల ఆంధ్ర ప్రదేశ్ నాల్గవతరగతి గవర్నమెంటు ఉద్యోగుల సిటీసెంటరువారు నులక్‌పేట గవర్నమెంటు కాలనీఆవరణలో శ్రీ ఎం. యాకూబ్‌గారి అధ్యక్షతన సమావేశము ఈ క్రింది తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించడమైనది.

25-1-61, 26-1-61 తేదీలలో హైద్రాబాదు సిటీ నాల్గవతరగతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశాలు పుటకున్నూ మరియు 26-1-61న జాతీయ జండాఆవిష్కరణ చేయుటకున్నూ తీర్మానించడమైనది దీనికి రిసిప్షన్ కమిటీగూడ ఏర్పాటుచేయడమైనది. దీనికి శ్రీ ఎం. యాకూబ్‌గారిని చైర్‌మన్‌గాను, వైస్ చైర్‌మన్ శ్రీ ఖైరుద్దీన్ అన్సారీ గారిని, సెక్రటరీగా శ్రీ బి సుందరరావు గారిని, జాయింటు సెక్రటరీగా శ్రీ ఎ. మంత్రెన్నగారిని, ట్రజరర్‌గా శ్రీ వి రామదాసుగారిని మరియు సిటీలో వున్న డిపార్టుమెంటులలో ఒక్కొక్కరిని చొప్పున 16 మందిని మెంబర్లుగ ఎన్నుకోవడమైనది.

నీటిసరఫరా నిలిపివేత

షేక్‌పేట, జుబిలీహిల్స్ రిజర్వాయర్ పంప్ గదివద్ద వాటర్‌వర్క్సు శాఖ కొన్ని అత్యవసరపనులు జరుపతలపెట్టినందున యీక్రింద పేర్కొన్న ప్రదేశాలలో, డిసెంబర్ 21వ తేదీ ఉదయం 9 గంటల లగాయతు ఆ మర్నాడు ఉదయం 6 గంటలవరకు నీటి సరఫరా నిలిపివేయబడుతుంది:

1. గోల్కొండకోట, 2. దుకిరర్వాజా, 3. సెకండ్‌లాన్సర్, మొహమ్మదీ లైన్స్ (ఐ. ఎస్. ఎఫ్. లైన్స్) 4. లంగర్ హౌజ్, ఆ పరిసర ప్రాంతాలు.

డా॥ అంబేద్కర్ సేవలకు జోహార్లు

స్వర్గీయ డా. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి ఉత్సవం రాజధానిలోనూ, జిల్లాలలోనూ వివిధ హరిజన, గిరిజన సంస్థలచే వైభవంగా జరుపుకోబడింది.

ఫెర్రో కార్పొరేషన్ లాకౌట్

600 మందికి నిరుద్యోగం

హైద్రాబాద్, డిసెం 19

ఐ. ఎన్. టి. యు. సి. ఆంధ్రశాఖ అధ్యక్షుడు శ్రీ వేదుల జగన్నాథరావు నేడొక ప్రకటనలో కార్మికుల సమ్మె ఫలితంగా ఫెర్రో ఎలాయ్ కార్పొరేషన్ మూసివేయబడడానికి విచారం వెలిబుచ్చారు.

శ్రీరాంనగర్‌లోని పరిస్థితిని పరిశీలించి నివేదించవలసిందిగా విశాఖపట్నం లేవు కలాసుల సంఘాధ్యక్షుడు శ్రీపి మానవల్లయ్యనాయుడు కోరబడినాడనీ, ఆ నివేదికపై 1961 జనవరి 1న జరిగే ఐ.ఎన్.టి.యు సి. కార్యవర్గ సమావేశం పరిశీలిస్తుందనీ ఆయనన్నారు.

ఆ కార్పొరేషన్ మూతపడటం వలన 600 మంది కార్మికులు నిరుద్యోగులైనారు.

.....

వరంగల్‌లో వ్యవసాయ పారిశ్రామిక ప్రదర్శన

వరంగల్, డిసెం 19

శ్రీ యం. పి. పాయ్ ఐ. సి. యస్. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఛీఫ్ కార్యదర్శిగారు, శ్రీ మొహసిన్ షరీఫ్ ఐ. ఎ. యస్. జిల్లా కలెక్టర్ గారితో కూడి వరంగల్ వ్యవసాయక పారిశ్రామిక ప్రదర్శనమును 14-12-1960 వ తేదీ సాయంత్రము దర్శించిరి. వారు ప్రదర్శనము వద్ద శ్రీ రామకృష్ణయ్య చౌదరీ బి. ఎ బార్-అట్-లా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ప్రదర్శనము యొక్క జనరల్ సెక్రటరీగారు మరియు శ్రీ కె. రంగయ్య అసిస్టెంట్ ఎన్జోమెంట్ ప్రదర్శనము యొక్క మేనేజర్‌గారు మరియు యితరులచే అహ్వానించబడిరి. వాలెన్టియర్స్‌గా పనిచేయుచున్న యన్. సి. సి. వారలచే "గార్డ్ ఆఫ్ హనర్" తీసికొని తర్వాత, వారు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్టాల్లు వ్యవసాయక, పైలు కామర్స్ ఇన్డస్ట్రీస్ ఫిషరీస్ మరియు ప్రైవేటు స్టాల్లు ఇన్‌పాస్టెల్, ఆర్ట్ గ్యాలరీ మొ॥ దర్శించుచు ఎగ్జిబిషన్ యొక్క జనరల్ సెక్రెటరీగారు, ప్రభుత్వశాఖల స్టాల్లను ప్రతి సంవత్సరము, హైద్రాబాదు ప్రదర్శనమునకు అనుమతి యిచ్చినటుల, యివ్వవలసినదనియు మరియు ఈ ప్రదర్శనమునకు ఎన్టర్‌టేన్‌మెంటెయ్యర్స్ నుంచి మినహాయింప వలసినదిగా కోరిరి.

సోవియట్ ప్రతినిధివర్గము వారికి ఒంగోలులో స్వాగతము

(మా.వి.)

ఒంగోలు, డిసె 19

హైదరాబాదు నుండి మదరాసు వెళ్ళుచున్న సోవియట్ ప్రతినిధివర్గముల వారికి ఒంగోలు యువజన విద్యార్థిసంఘములవారు ఘనస్వాగత మొసంగిరి. ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఎ. ఆర్. విజరోవ్ మాట్లాడుచూ, తమ దేశములో అన్న వస్త్రములకొరకు బాధపడువారు ఎవ్వరూ లేరని అన్నారు. ప్రతిరోజూ 8 లేక 4 కర్మాగారములు ప్రారంభింపబడుచున్నవనికూడా ఆయన అన్నారు. తాము ఎప్పుడూ ప్రతిదేశముతో స్నేహము పెంపొందించుకొనవలెనని ఆశించుచున్నామనియూ, తమ యీ భారతదేశ పర్యటనవలన సుహృద్భావము పెరుగగలదని ఆశించారు.

.....

ఈ నెల 27 నుండి మరో 6 నెలల వరకు మోటార్ రవాణా పరిశ్రమను ప్రజోపయోగ సర్వీసుగా ప్రకటించారు.

న్యూయార్కుపత్తి

న్యూయార్కు, డిశంబరు 19

ప్రారంభం	32	42
ముగింపు	32	36

సికింద్రాబాద్‌లో రిపబ్లికన్ పార్టీ అధ్వర్యంలో వై. ఎం.సి.ఏ హాలువద్దట సభజరిగింది. శ్రీమతి జి. ఈశ్వరీ బాయి, శ్రీ వి.కె. ధగె, బి.నరసింహ ప్రభృతులు డా॥ అంబేద్కర్ సేవలకు జోహార్లు అర్పించారు.

(మొదటిపేజీ తరువాయి)

శాతము మలేరియా తగ్గినదని, కాని యేడుద్యమంలోనయినా చేసినదానికై సంతసించక చేయవలసినదానికై ప్రయత్నించాలని, అనాఫిలిస్ దోమలు నివసించు మండలి కొన్నిప్రాంతాలలో డి.డి.టి నిరోధకశక్తిని వృద్ధి చేసికొనుచుండుట విషయంలో జాగరూగతతో పరిశీలనలు జరుపాలని శ్రీ శ్రీనివాస్ చెప్పారు.

భారత దేశ మండలి మలేరియా నిరోధక చర్యలను ప్రపంచము ఆసక్తితో చూస్తున్నదని, అనాదినుండి ప్రాణాలను బలిగొనుచున్న యీ రోగము నరికట్టినచో భారత దేశం ఆదర్శప్రాయం కాగలదని, యీ ఉద్యమం ప్రపంచ విస్తృతమైనదగుటచే మనజయం ప్రపంచమంత కీర్తిని తెచ్చిపెట్టగలదని, పైలేరియా విషయంలోగూడ ఉద్యమ మారంభించబడినదని. కొన్ని సంవత్సరాల క్రితం అనుకున్నదానికంటె దీనివల్ల మరణించువారిసంఖ్య అధికమని తేలిందని, పైలేరియానిరోధకచర్యలుమలేరియా నిరోధకచర్యలకు భిన్నమైనవని, యీ రోగ విషయాలను నిపుణులు పరిశీలించుచున్నారని, వారిసలహాలు నిరోధకచర్యలను తీవ్రంచేయుటకు ఉపకరిస్తాయని గతంలో 250 లక్షలే యీ వ్యాధికి గురి అయినవారని అంచనా వేయబడిందనికాని వారి సంఖ్య 400-500 లక్షల మధ్య యున్నటులు యిపుడు తేలిందని శ్రీ శ్రీనివాసన్ తెలిపారు.

డా॥ ఏ. పి. రాయ్ జాతీయ మలేరియా నిర్మూలనోద్యంపై సంక్షిప్త పత్రాన్ని చదివారు

మలేరియా నిర్మూలనపథకం 8సంవత్సరాల వ్యాప్తి కలిగియుండని. అందు 3 యేండ్లు ద్వితీయ ప్రణాళికా కాలములో, 5 యేండ్లు తృతీయ ప్రణాళికా కాలంలో నిర్వహింపబడునని, అనుకున్న 390 యూనిట్లు నెలకొల్పబడి పనిచేయుచున్నవనీ. మందు చల్లుసమిత్తం అన్ని యూనిట్లలో సిబ్బంది నియమింపబడిందని, 6 ప్రాంతీయ సహాయక సంస్థలు నెలకొల్పబడ్డాయని శ్రీరాయ్ తెలిపారు.

మలేరియా నిర్మూలనోద్యమమున కనుగుణంగా శిక్షణవసతులు అధికం చేయబడినవని, భారతదేశపు మలేరియా శిక్షణాలయంలో వివిధరకాల శిక్షణ గరపబడుచున్నదని, ద్వితీయ పంచవర్షప్రణాళికలో 3సంవత్సరాలలో రూ. 43.5 కోట్లకుగాను ఇప్పటికి రు 42.5 కోట్లు వెచ్చింపబడినవని శ్రీ రాయ్ అన్నారు.

1955-60 వరకు పైలేరియా చర్యలనుగూర్చి భారతీయ మలేరియా శిక్షణాలయ డైరెక్టర్ డా॥ ఎస్. పి రామకృష్ణ వివరించారు.

సదస్సు విజయవంతం కావాలని కాంక్షిస్తూ ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రాంతీయ డైరెక్టర్ డా. మని, డా. జె. ఇ. హ్యూమ్, డా. ఇ. బి. పిక్స్, తదితరులు సందేశాలుపంపారు

ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ డా. సి. ఆర్. నాయుడు ధన్యవాదాలుతెలిపారు.

ఢిల్లీలో 18 అంతస్తుల భవనాల నిర్మాణం

రాజ్యసభలో మంత్రి శ్రీ కె.సి. రెడ్డి ప్రస్తావన

న్యూఢిల్లీ, డిసెం 19

న్యూఢిల్లీలో కార్యాలయాల నిమిత్తం 18 అంతస్తులభవనాల్ని నిర్మించాలన్న ప్రతిపాదనపై కేంద్రమంత్రిమండలి త్వరలో నిర్ణయం గైకొంటుందని నేడు రాజ్యసభలో నిర్మాణాల శాఖ మంత్రి శ్రీ కె. సి. రెడ్డి అన్నారు. ఫోర్డు ఫౌండేషన్ నిపుణులు, ప్లానింగ్ కమిషన్ సంఘంవారుకూడా యీ18 అంతస్తుల భవనాలనే సమర్థించారట.

ఢిల్లీనట్టూ కావలసినంత ప్రదేశం ఉండగా, భూకంపప్రమాదాల పరిస్థితులుండగా యింతపెద్ద ఎత్తు భవనాలు ఎందుకని పలువురు ప్రశ్నించారు. నిర్ణయం గైకొనేముందు యీ విషయాలన్నీ దృష్టిలో ఉంచుకోబడుతాయని శ్రీ కె. సి. రెడ్డి పేర్కొన్నారు.

తిరుప్పావై కాలక్షేపం

హైద్రాబాద్, డిసెంబరు 19

నేటినుండి వారం రోజులు ప్రతిరోజూ మధ్యాహ్నం 12 నుండి 1-30 గంటలవరకూ నల్లకుంట శంకరమఠం వద్ద తెలుగున తిరుప్పావై కాలక్షేపము తిరుపతి వైదిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ టి. కె. వి. సుదర్శనాచార్యులచే జరుపబడును.

6వ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు

ఆంధ్ర, హైద్రాబాద్, మద్రాస్ జట్టుల గెలుపు

హైద్రాబాద్, డిసెం 19

నేటి మధ్యాహ్నము ఇక్కడ వై. ఎం.సి.ఏ స్టేడియంలో ప్రారంభమైన 6వ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మదర్‌టీమ్ ఆంధ్రజట్టు మైసూరును రెండు వరుసగేమ్‌లలో గెలిచి విజయపూర్వకమైన ముందంజవేసింది.

రాష్ట్రవిద్యామంత్రి శ్రీ ఎస్.వి పి. పట్టాభిరామారావుఛాంపియన్‌షిప్‌కు ప్రారంభోత్సవంచేస్తూ క్రమంగా అన్నిరాష్ట్రములూ తమ క్రీడానిపుణులను పంపగలవని ఆశాభావమును వెల్లడించారు.

హైద్రాబాద్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ నూకల వరోత్తమరెడ్డి (గోలకొండ పత్రిక సంపాదకులు) రైల్వేజట్టులతోసహా 11 రాష్ట్రములు ఈనేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనుచున్నట్లు వెల్లడించారు.

నేడు జరిగిన మరిరెండు పోటీలలో హైద్రాబాద్-బొంబాయిని; మద్రాసు కేరళను ఓడించినవి. ఆంధ్ర-మైసూర్ 29-13; 29-28. హైద్రాబాద్-బొంబాయి 29-9; 29-7. మద్రాస్-కేరళ 22-29; 29-14; 29-20.

ఆంధ్రజట్టు: మల్లయ్య, ఎస్. వేణుగోపాల్, ఆర్. సూర్యనారాయణ, భావనారాయణ అప్పారావు, మైసూర్: ఎస్. రామమూర్తి, వెంకటరాజ్, షరీఫ్, జె. ఎ. దాస్, ఎస్. వరదరాజ్. మద్రాసు: వాహబ్ విశ్వనాథ్, జోసెఫ్, సుబ్బయ్య, గోపాల్. కేరళ: గోపీనాథ్, షరీఫ్, కె. పి. నట్కా, ఎస్. కృష్ణ, సత్తార్. హైద్రాబాద్: ఇక్బాల్, అహ్మద్ హుస్సేన్, పిచ్చయ్య, వాజిద్ పాషా, అఫ్సర్. బొంబాయి: పి. ఎస్.సూర్యనారాయణ, వి. కె. రామయ్య, ఎస్. కె. రాజయ్య, ఎస్. కె. వైద్యనాథన్ జి. హెచ్. ఎస్. మనీ.

ఈపోటీలు 24వతేదీవరకుజరుగుతాయి.

1961 జనాభా లెక్కలు

ఫిబ్రవరి 10 - మార్చి 5



మన దేశములో ఇంతకుముందెన్నడును తీసుకొని యుండనట్టి సమగ్రమైన రీతిగా జనాభా లెక్కలను తీసుకొనుటకు యీసారి లక్షలాది వ్యక్తులు పనిచేయుచున్నారు.

కార్యకర్తలందరు వారికి నియోగించిన పనులనుబట్టి పరిపూర్ణమైన సూచనలు ఇవ్వబడినవి. వారు పరిపూర్ణమైనప్రయోగాత్మక శిక్షణ కూడా పొందియున్నారు.

మీరు ప్రతివారివద్దకు వచ్చెదరు. మన అందరివద్దకు జనాభా లెక్కల సేకరణకు రాగలరు.

వారికి మన చేతనైనంత సహాయము చేయవలయును.

వారికి మీరు యిచ్చు సమాచారము రహస్యముగా ఉంచబడగలదని పూర్తి భద్రత యివ్వబడగలదు.

భారత ప్రభుత్వముచే జారీ చేయబడినది.

DA 60/565.

23-12-1960 శుక్రవారము నుండి విడుదల

దొంగనోట్ల కరెన్సీ ముద్రణలో నిపుణులైన నేరస్తులను పట్టుకొనుటకు అధికారి తన చాకచక్యమును చూపిన సాహసోపేత గాథాచిత్రము!

ఎస్. పి. ఫిల్మ్స్:

జాలీసోల్ట్

దర్శకత్వం: శక్తిసామంత్. సంగీతం: ఒ. పి. నయ్యర్.

తా॥ దేవానంద్, మధుబాల, హెలెన్, మదన్‌పురి, బిపిన్‌గుప్త మరియు ఓంప్రకాష్:

దిల్‌షాద్ హైద్రాబాద్ — శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30, 3-15, 6-15 మరియు 9-30.

దీపక్ మహల్ హైద్రాబాద్ — శుక్ర, శని, ఆదివారములు, 3 ఆటలు: 3-15, 6-15 మరియు 9-30.

మినర్వా సికింద్రాబాద్

మరియు రమేష్-నిజామాబాద్.

దీపక్ మహల్‌లో నూతన రేట్లు: రు. 3/-, 2-5, 2.0, 1-50, 1-0, 0-50 న. పై.

దిల్‌షాద్ & మినర్వాలలో నూతనరేట్లు: రు. 2-50, 2-0, 1-50, 1-00, 0-50 న. పై.

దిల్‌షాద్ & దీపక్ మహల్‌లలో నేటి నుండి ఉ॥ 11-0 గం॥ 1-0 గం॥ మధ్యన, ఆటలసమయములలో అడ్వాన్సు బుకింగ్.

గమనిక: మినర్వా టాకీసులో మొదటి 3 రోజులు స్త్రీలకు ప్రత్యేకవసతిలేదు.

—రూపం పిక్చర్స్ విడుదల.

డిసెంబర్ 22 నుండి ఆంధ్రప్రదేశ్ అంతటా మ్యాటినీతో గొప్పవిడుదల!

ప్రగతి ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి

మాబాబు

తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, నాగయ్య, ఎం. ఎస్. రాజం, ఎం.సరోజ,మాదీయిరాని

ఈస్టిస్టియన్ టెలివిజన్ నాట్యాల తార లైలా లతీఫ్, నాట్యరాణి పద్మిని నృత్యాలతో...

దర్శకత్వం:- టి. ప్రకాశరావు సంగీతం:- టి. చలపతిరావు

మాటలు: పాటలు

సముద్రాల(జూ), కొసరాజు, శ్రీశ్రీ

ప్రభాత్ హైద్రాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

రామా వరంగల్

ఆటలు: 2-45, 6-00, 9-30 గం॥

ప్రభాత్‌లో నూతనరేట్లు: 2/50, 2/- 1/50, 1/- 0-50. న పై

శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్.